## జైలు జీవితంతో పరివర్తన రావాలి : సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్

**ఆసిఫాబాద్ :** జైలు జీవితంతో ఖైదీల్లో పరివర్తన రావాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కె.యువరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రత్యేక సబ్ జైలును శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జైలు జీవితం ఖైదీల్లో పరివర్తన తీసుకురావాలని తెలిపారు. క్షణికావేశంలో చేసిన తప్పుల వల్ల కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. జైలులో నేర్చుకున్న పలు మంచి అంశాలు నిత్య జీవితంలో అనువర్తింపజేసుకోవాలని సూచించారు. నేర ప్రవృత్తి వల్ల సమాజంలో గుర్తింపు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. చట్టాలపై ఖైదీలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారి ప్రేమ్‌కుమార్, అడ్వకేట్ నరహరి, లీగల్ అసిస్టెంట్ అంజనీదేవి, జైలు సిబ్బంది పాల్గొన్నారు.




నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
ఆదివారం | సెప్టెంబర్ 17, 2023 | www.navatelangana.com

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి

**ముథోల్ :** నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన పేదలకు దళితబంధు, బీసిబంధు, మైనారిటీబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జనసమితి నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దళిత, బీసి, మైనార్టీ బంధు పథకాలు అధికార పార్టీ నాయకులకు వరంగా మారిందన్నారు. అసలైన లబ్దిదారులకు, పేదలకు పంపిణీ చేయడం లేదని పేర్కొన్నారు. దళిత, బీసి, మైనార్టీ బంధు అని కాకుండా కార్యకర్తల బంధు అని పేరు పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులందరికీ దళిత, బీసి, మైనారిటీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్, నాయకులు మీనాజ్, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.



## భాగస్వామి మోసంతోనే ఆత్మహత్య చేసుకుంటున్నా..

- సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య చేసుకున్న మెకానిక్

నవతెలంగాణ-కాగజ్‌నగర్



బిజినెస్‌లో తన భాగస్వామి మోసం చేయడంతోనే తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ద్విచక్ర వాహన మెకానిక్ సెల్ ఫోన్‌లో సెల్ఫీ వీడియోలో మాట్లాడి అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శనివారం తెల్లవారుజామున కాగజ్‌నగర్ మండలం బారెగూడ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే..ద్వారకానగర్‌కు చెందిన ఇంగు తిరుపతి అలియాస్ కుమార్ (50) కాగజ్‌నగర్‌లో కొన్నేళ్లుగా ద్విచక్ర వాహన మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి ఒక మెకానిక్ సామాగ్రి విక్రయ దుకాణంలో భాగస్వామ్యం ఉంది. ఈ దుకాణంలో రాము కూడా భాగస్వామిగా ఉన్నాడు. కొన్నేళ్లుగా వచ్చిన లాభాలను తనకు ఇవ్వకుండా రామునే తీసుకున్నాడని, దీంతో తాను ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనలేక ఆత్మహత్య చేసుకున్నట్లు సెల్ఫీ వీడియో తీసి మిత్రులకు పంపించాడు. అనంతరం బారెగూడ సమీపంలోని పోచమ్మ ఆలయం వద్ద పురుగులమందు తాగాడు. కుమార్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ సోనియా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి



నవతెలంగాణ-సారంగాపూర్

గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. గురువారం కరుణాకర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణేష్ మండపాలను రోడ్డు మధ్యలో, వివాదాస్పద స్థలంలో పెట్టరాదన్నారు. విద్యుత్ శాఖ అనుమతి తప్పకుండా తీసుకోవాలని, మండపం దగ్గర 24గంటలు కచ్చితంగా ఎవరైన ఒకరు ఉండాలని పేర్కొన్నారు. నిమజ్జన సమయంలో డీజేలను ఉపయోగించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలు సాగు చేయాలి



నవతెలంగాణ - దహెగాం

రైతులు సాధారణ పంటలతో పాటు ఉద్యానవన పంటలు కూడా సాగు చేయాలని ఏడీఏ రాజులనాయుడు, ఉద్యానవన అధికారిణి శాంతిప్రియ అన్నారు. శనివారం మండలంలోని లగ్గాం గ్రామంలో సాగుచేస్తున్న మిరప పంటను పరిశీలించారు. మిరప పంట సాగుపై తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను సూచించారు. కార్యక్రమంలో ఏఓ వంశీకృష్ణ, ఏఈఓ శోభన్ పాల్గొన్నారు.

## అమ్మవారికి అసిస్టెంట్ ప్రొఫెసర్ల వినతి



నవతెలంగాణ-బాసర

సరస్వతి అమ్మవారికి శనివారం ఆర్జీయూకేటి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేదేమీలేక సరస్వతికి పూజలు చేసి వినతి పత్రం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో జగదీశ్, దత్తు పాల్గొన్నారు.

## ఉచిత చేపలతో మత్స్యకారులకు ఉపాధి



**తాంసి :** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ వంద శాతం సబ్సిడీతో ఇచ్చే చేప పిల్లల పంపిణీతో మత్స్యకారులకు ఉపాధి కలుగుతుందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శనివారం వడ్డాడి ముత్తడివాగు ప్రాజెక్టులో ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను గుర్తించి, ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. చెరువుల్లో వాగుల్లో ప్రాజెక్టుల్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్టులో 5లక్షల 83 వేల చేపలు, రొయ్యలను వేశామని అన్నారు. తాంసి, వడ్డాడి, ఉండం, సుంకిడి, గ్రామాలకు చెందిన మత్స్యకారులకు ఉపాధి అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల శ్రీధర్‌రెడ్డి, నాయకులు అరుణ్, సదానందం, మత్స్య శాఖ అధికారులు ఉన్నారు.

# సాయుధ పోరులో మన ధీరులు..!

- నిజాం సర్కారుపై అలుపెరగని పోరాటం
- ఎదురొడ్డి నిలిచి..అసువులు బాసిన వైనం
- ఉమ్మడి జిల్లా వీరులది ఘనమైన చరిత్ర
- కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోనే ఉద్యమం

**బ్రిటీషు పాలన నుంచి దేశమంతా విముక్తి పొందినా..తెలంగాణ మాత్రం బానిస సంకెళ్లల్లోనే మగ్గిపోయింది. నిజాం సైన్యం సాగించిన అకృత్యాలను భరిస్తూనే ఉంది. రజాకార్లు సాగించిన దమనకాండతో అనేక మంది మాన ప్రాణాలు కోల్పోయారు. భూమి శిస్తు రూపంలో నోటికాడి బుక్కను లాగేసుకుంటున్న నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటే శరణ్యమని భావించారు. సాయుధ పోరాటంతోనే సమస్య పరిష్కారమవుతుందని నాటి కమ్యూనిస్టు యోధులు తిరుగుబాటు మొదలుపెట్టారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, చండ్ర రాజేశ్వర్‌రావు, రావి నారాయణరెడ్డి, మగ్దుం మొహినొద్దిన్ వంటి నాయకులు పోరాటాన్ని ప్రారంభించారు. 1946 సెప్టెంబర్ 11న ఉద్యమాన్ని ప్రారంభించి రెండేండ్ల పాటు అలుపెరగని పోరాటం సాగించారు. ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న నిజాం సర్కారును కూలదోసి ఈ ప్రాంత వాసులను స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అందించారు. ఈ పోరాటంలో అనేక మంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులు ప్రత్యక్షంగా పాల్గొని అసువులు బాశారు. వీరి త్యాగాలను జిల్లావాసులు ఇప్పటికీ స్మరించుకుంటూ నాటి పోరాట ఘట్టాలను గుర్తుచేసుకుంటున్నారు.**



సిరొంచ వద్ద అప్పటి పరిపాలన భవనం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

నిజాం ప్రభుత్వ హయాంలో జరిగిన అకృత్యాలు జిల్లావాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవి. పండించిన పంటలకు శిస్తు వసూలు చేస్తూ నోటికాడ బుక్కను లాగేసుకునేవారు. కనీసం స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కూడా ఉండేవి కావు. నిజాం ప్రభుత్వ సైన్యం రజాకార్ల దౌర్జన్యాలతో బతకడమే కష్టంగా మారింది. వారిని ఎదిరిస్తే గుర్రాలతో దాడి చేయడం.. దౌర్జన్యంగా ఈడ్చుకెళ్లడం వంటి అనేక అకృత్యాలకు పాల్పడేవారు. మహిళల పరిస్థితి మరీ దయనీయంగా ఉండేది. సింగరేణి కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా బలవంతంగా గనుల్లోకి పంపించేవారు. ఆ సమయంలో రక్షణ చర్యలు అంతగా లేకపోవడంతో కారుచీకట్లలో మట్టిపెల్లలు మీదపడి అనేక మంది కూలీలు మృత్యువాతపడ్డారు. కార్మికులపై రజాకార్లు, బ్రిటీషు సైన్యం చేస్తున్న అరాచకాలను భరించలేక కార్మికులకు మద్దతుగా శేషగిరిరావు, రంగయ్య, పాపయ్య పోరాటం సాగించి వారి తుపాకీ తూటాలకు బలయ్యారు. వీరితో పాటు అనేక మంది ఉమ్మడి జిల్లా పోరాట యోధులు కదనరంగంలోకి దూకారు. రెండేండ్ల సాగించిన త్యాగధనుల పోరాటం ఫలితంగా నిజాం ప్రభుత్వం లొంగిపోయింది. హైదరాబాదు సంస్థానంగా ఉన్న తెలంగాణ ప్రాంతం భారతదేశంతో విలీనమైంది.

**పోరాటంతోనే విముక్తి**

సాయుధ పోరాటంలో అనేక మంది ఉమ్మడి జిల్లాకు అనేక మంది స్వయంగా పాల్గొన్నారు. నిజాం ప్రభుత్వం దౌర్జన్యాలపై ఎదురొడ్డి పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాలో రాంకిషన్ శాస్త్రి, కస్తాల రాంకిష్టు, డా.బొల్లన్‌వార్, పోతుగంటి పోశెట్టి, గాలిపెల్లి రాములు, నరాల నారాయణ, గుండావార్ సదాశివ్, పండరినాథ్, శివన్నయాదవ్, వన్నెల హన్మంతు, వన్నెల ఎల్లన్న, యధువంశీ, దేవిదాస్ తదితరులు పోరాటం నిర్వహించారు. నిజాంపైపోరాటంలో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కూడా చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. ఈ జిల్లా నుంచి పైకాజీ రామచంద్రారావు,




రాంచందర్‌రావు అన్నాజీ, కొండా లక్ష్మణ్‌బాపూజీ, చీల శంకర్, చీల విఠల్, కొండ్ర శంకర్, ఎ.రేవయ్య, ఎ.శంకరయ్య, బాపూజీ, వామన్‌రావు, బి.వెంకటేషం, టి.తిరుపతితో పాటు మరికొందరు పోరాట యోధులుగా నిలిచారు. వీరితో పాటు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మన్యం వీరుడు కొమురంభీం, రాంజీగోండ్‌లు చరిత్రలో యోధులుగా నిలిచిపోయారు. నిజాంను గద్దె దింపడంతో నిర్మల్ జిల్లా ప్రత్యేకతను సంతరించుకుంది. నిర్మల్ ప్రాంతంలో నిజాం సర్కారు అరాచకాలకు అంతులేకుండా పోయింది. ఈ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన సాయుధపోరాట యోధులు వెయ్యి మందిని నిజాం, బ్రిటీషు సర్కారు మర్రి చెట్టుకు ఉరి తీసింది. ఈ అమానుష ఘటనపై జిల్లావాసులు ఇప్పటికీ చర్చించుకుంటారు. ఆకుల గోవిందం, కలం వీరుడు ఎం.హన్మంతరావు(ఠాకూర్)తదితరులు పోరాటం సాగించారు. వీరితో పాటు మంచిర్యాల జిల్లాలోనూ అనేక మంది పోరాటం సాగించారు. వీరితో పాటు వనమామలై వరదాచార్యులు, కేశవులు, ఎ.రాజారెడ్డి,కుమార్ పోశెట్టి, చరణ్‌దాస్, గంగారాం, గడ్డం నానయ్య, వనపర్తి దుర్గయ్య, పుట్కూర్ రాజుగౌడ్, కె.కిష్టయ్య వంటి అనేక మంది ఉమ్మడి జిల్లావాసులు సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారు. వీరందరి త్యాగ ఫలితంగానే నాడు తెలంగాణ ప్రాంతం నిజాం ప్రభుత్వ బానిస సంకెళ్ల నుంచి విముక్తి కాగలిగిందని చరిత్ర చెబుతోంది.

**కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోనే పోరాటం : దర్శనాల మల్లేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి**




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగింది. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి ఈ ప్రాంత ప్రజలకు స్వేచ్ఛ కల్పించారు. కొందరి చేతిలోనే కేంద్రీకృతమైన భూమిని పేదలందరికీ పంపిణీ చేశారు. సాయుధ పోరాటం ఫలితంగానే కౌలుహక్కుదారు, భూసీలింగ్ చట్టాలు వచ్చాయి. పేదలకు భూ పంపిణీ జరిగేందుకు మార్గం సుగుమమైంది. ఈ పోరాటంలో జిల్లావాసుల పాత్ర మరువలేనిది.



**లక్ష ఎకరాల భూ పంపిణీ జరిగింది : ముడుపు ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి**

ఆనాటి సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులే ముందుండి పోరాడారు. సుమారు రెండేండ్ల పాటు నిర్విరామంగా సాగిన పోరాటంలో అనేక మంది అమరులయ్యారు. చాలా మంది అజ్ఞాతవాసం గడిపారు. భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, జాగిర్దార్లు, దొరల దగ్గర నుంచి సుమారు లక్ష ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారు. దున్నేవాడికే భూమి దక్కాలనే ఉద్దేశంతో పేదలకు భూ పంపిణీ జరిగింది. నాటి ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర ఇప్పటికీ చిరస్మరణీయంగా మిగిలిపోయింది.

## 20వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షలు

నవతెలంగాణ-నిర్మల్

విద్యా శాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలు శనివారం 20వ రోజుకు చేరుకున్నాయి. నిరసనలో భాగంగా దీక్షా శిబిరం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని గీశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు భూసారపు గంగాధర్, ఉపాధ్యక్షులు భోజన్న, నరేష్, నవత, రాధిక, ప్రధాన కార్యదర్శి రత్నం, అలేఖ్య, రాము, గజేందర్ సింగ్, కప్పల సుధాకర్, గంగాధర్, ఫిరోజ్, జయశ్రీ, రాజ్యలక్ష్మి, గీతారాణి, మహేందర్ పాల్గొన్నారు.





**ఆసిఫాబాద్ :** తమ సర్వీస్ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరసన దీక్ష 20వ రోజూ కొనసాగింది. ఉపాధ్యాయ సంఘ నాయకుడు రమేష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, రెగ్యులర్ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకువెళ్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా కోశాధికారి నగేష్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్ కుమార్, పిటిఐ అధ్యక్షుడు సత్యనారాయణ, రమేష్, రాజేష్, సతీష్, కెజిబివి సిఆర్టిలు సురేఖ రాథోడ్, నాన్ టీచింగ్ సిబ్బంది భవానీ, తిరుమల, మమత పాల్గొన్నారు.

## మూడో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్




నవతెలంగాణ-ఆసిఫాబాద్

అక్టోబర్ 1, 2 తేదీల్లో కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించే డివైఎఫ్ఐ మూడవ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకు ఉద్యోగ కల్పన తగ్గిపోవడంతో యువత రోడ్డున పడాల్సిన దుస్థితి వస్తుందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాల కోసం మహాసభలో తీర్మానం చేస్తామన్నారు. జిల్లాలో పరిశ్రమలు లేకపోవడంతో యువతకు ఉపాధి దొరకకుండా పోతోందన్నారు. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా మహాసభలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని యువత పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, గేడం టికానంద్, కమిటీ సభ్యులు వడ్లూరి శ్రీకాంత్, పవన్ పాల్గొన్నారు.

## హిందీ భాషాభివృద్ధికి ప్రకాష్‌గౌడ్ సేవలు అమోఘం

- ఘనంగా హిందీ దివస్ వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హిందీ భాషాభివృద్ధి కోసం విద్యా మార్తాండ్ అవార్డు గ్రహీత దివంగత ప్రకాష్‌గౌడ్ సేవలు అమోఘమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. హిందీ భాషా సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన హిందీ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. హిందీ భాష సేవా సమితి అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి హిందీ పండితులు, హిందీ భాషాభిమానులు హాజరయ్యారు. ముందుగా ప్రకాష్ గౌడ్, శివరాం కత్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే హిందీ భవన్ కోసం భవనం కేటాయిస్తామని, వీలు కాకపోతే స్థలాన్ని గుర్తించి అక్కడ కోటి రూపాయలతో భవనాన్ని నిర్మించి ఇస్తామని అన్నారు. హిందీ పండితులు ఇలాగే ఏకతాటిపై వచ్చి కార్యక్రమాలు నిర్వహించాలని, జాతీయ భాష హిందీ సేవ చేయాలని అన్నారు. అనంతరం హిందీ ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన దేశభక్తి, గేయాల పోటీల్లో గెలపొందిన వారికి బహుమతులు అందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బెదొడ్కర్ సంతోష్‌తో పాటు నలుగురు హిందీ పండితులను



సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి సాహితీవేత్త మధుబావల్కర్, రవి జాబ్డే సాంబన్న, డి.దత్తాత్రేయ, పి.భాస్కర్, పి.మహేష్ మంజుష, చంద్రకళ, రేఖ, మాళవిక శాస్త్రి, వినాయక్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్‌ఓబీపై ట్రాఫిక్ జామ్

- గంటపాటు నిలిచిన రాకపోకలు



**కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిపై శనివారం పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. బ్రిడ్జిపై మరమ్మత్తుల కోసం రోడ్డుపైనే కంకర వేయడంతో వాహనాల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. పోలీసుల జోక్యం చేసుకొని జేసీబీ సాయంతో కంకరను ఒక్క పక్కకు నెట్టడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది. సుమారు గంట పాటు అంతరాయం ఏర్పడడంతో వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.

## భగీరథ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని భగీరథ కార్మిక జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె శనివారం 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సమ్మెను అధికారులు, యాజమాన్యాలు పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎవరెస్టు కంపెనీ యాజమాన్యం ఐదు సంవత్సరాల నుండి ఈపీఎఫ్ డబ్బులు చెల్లించలేదని, వాటిని చెల్లించేలా చూడాలన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేకపోతే 20 నుండి కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ లింగయ్య, కో-కన్వీనర్లు బోగే ఉపేందర్, అల్లూరి లోకేష్, జగజంపుల తిరుపతి, బాలేష్, సునీల్, వెంకటేష్, పురుషోత్తం, కుమార్, సోహెల్, అశోక్ పాల్గొన్నారు.

## నేడు బీజేపీ మోటార్‌సైకిల్ ర్యాలీ

**కాగజ్‌నగర్ :** తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం కాగజ్‌నగర్ నుండి ఆసిఫాబాద్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం తొమ్మిది గంటలకు ఆసిఫాబాద్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయనున్నట్లు తెలిపారు. అక్కడే విశ్వకర్మ జయంతిని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నూతన డీఎస్పీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఎస్పీ

నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ గ్రామీణ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన డీఎస్పీ కార్యాలయ భవనాన్ని జిల్లా ఎస్పీ చల్లా ప్రవీణ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వీరన్న, అదనపు ఎస్పీ (ఏఆర్) వెంకటేశ్వర్లు, నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, నిర్మల్ పట్టణ, గ్రామీణ సీఐలు పురుషోత్తమచారి, శ్రీనివాస్, ఆర్ఐలు రమేష్, రాంనిరంజన్, ఎస్బీ సీసీ వెంకటరమణ, ఎంటీఓ వినోద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఇటీవల మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన చామన్‌పల్లి ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సిలారి మధుసూదన్‌ను శనివారం గ్రామస్తులు పాఠశాలలో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సర్పంచ్ పడిగెల గంగాధర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ హుస్సేన్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు బొమ్మెన రాజేందర్, ఎల్కి పెద్దన్న, బొమ్మెన మధు, ఏలేటి సంజీవరెడ్డి, కొమ్మోజి నవీన్, కొమ్ముల మైపాల్ రెడ్డి, కుంటాల శ్రీనివాస్, సుంకరి రాజేందర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

- దీక్షా శిబిరం నుంచి మంత్రి నివాసం వరకు ర్యాలీ



నవతెలంగాణ-నిర్మల్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక దీక్ష కొనసాగుతుంది. కాగా శనివారం దీక్షా శిబిరం నుంచి మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నివాసం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రికి వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడారు. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం రెచ్చగొట్టే వైఖరిని మానుకోవాలని అన్నారు. వారి న్యాయపరమైన పోరాటానికి సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాలు అండగా ఉంటాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీలు పని చేస్తున్నారని తెలిపారు. 48 సంవత్సరాలుగా ఐసీడీఎస్‌లో పేద ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. వారికి కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని ఆశించిన కార్మికవర్గానికి నిరాశే ఎదురైందన్నారు. పని ఒత్తిళ్లు, అధికారుల వేధింపులు, సమయానికి రావాల్సిన సరుకులు రాకపోవడం లాంటి అనేక ఇబ్బందులు అంగన్‌వాడీలకు పెరిగిపోతున్నాయని అన్నారు. తెలంగాణ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ఎన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసచారి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజమణి, జిల్లా కార్యదర్శి లలిత, ఉపాధ్యక్షులు శైలేజా, శశికల, జిల్లా సహాయ కార్యదర్శులు గంగామణి, విజయ, లావణ్య, రమ్య, చిత్ర, భాగ్య, దేవిక, వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, పద్మ, ప్రేమల, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

**బోథ్** : మండల కేంద్రంలోని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయాన్ని అంగన్‌వాడీ ఉద్యోగులు శనివారం సీఐటీయూ, ఏఐటీయూసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బోథ్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ముట్టడించి, ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వైఖరి వ్యవహరిస్తుందనీ ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి సమస్యలను పరిష్కారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు కరోనా సందర్భంలో అనేక సేవలందించామని అన్నారు. సర్వేలు డ్యూటీలు రిజిస్టర్లు రాస్తూ అనేక సేవలు ప్రజలకు అందించామని అన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, అంగన్‌వాడీ ఆల్ ఇండియా యూనియన్ సభ్యురాలు డి.సునీత, జిల్లా సెక్రటరీ కల్లేపల్లి గంగయ్య, నాయకురాలు రుక్మిణి, ఆనంద, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గంగమ్మ, సునీత, కౌసల్య, యమునా, వినా పాల్గొన్నారు.



**సారంగాపూర్** : అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఎంపీటీసీ సామల పద్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు ఎంపీటీసీ సామల పద్మ వీరయ్యలు శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపి మాట్లాడారు అంగన్‌వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పనికి దగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



## మోకాళ్లపై కూర్చొని అర్ధనగ్న ప్రదర్శనతో ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారంతో ఈ సమ్మె 19వ రోజుకి చేరుకుంది. ఇందులో భాగంగా సమ్మె శిబిరం వద్ద పురుష ఉద్యోగులందరు మోకాళ్లపై కూర్చొని అర్ధనగ్న ప్రదర్శనతో తమ నిరసన చేపట్టారు. గత రెండు వారాల నుంచి నిరసన చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను నెరవేర్చేవరకూ తమ పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు.

**మంత్రిని కలిసి తమ సమస్యను విన్నవించి...**

ఆదిలాబాద్ సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. తమను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. తాము తెలంగాణ బిడ్డలమేనని ఎన్నో ఏండ్లుగా పని చేస్తున్నామని సీఎంఓ, సీఎం విద్యాశాఖ మంత్రితో మాట్లాడి తమ సమస్యలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి చొరవ చూపి సీఎం దృష్టికి తీసుకెళ్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ధరంసింగ్, ప్రకాష్, పార్థసారథి, వెంకటి, రేణుక, సోమన్న, రాకేష్ ఉన్నారు.

## రోడ్డు బాగు చేయాలి

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-బేల

మండల కేంద్రం నుంచి మశాల వరకు రోడ్డు గుంతల మయం కావడంతో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌక్‌లోని గుంతలు పడిన స్థలంలో జోగు రామన్న ఫ్లెక్సీని బురదలో ముంచి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఆస్పత్రికి వెళ్లాలంటే తర్నం బ్రిడ్జ్ కూలిపోయి ఉండటంతో మశాల నుంచి అదిలాబాద్ వెళ్లాలంటే రోడ్డు గుంతలు పడి ఉండటంతో స్కూల్ పిల్లలకు ప్రజలకు ఎంతో ఇబ్బంది ఏర్పడుతుందన్నారు.అదేవిధంగా పది రోజుల్లో గుంతలు పూడ్చకపోతే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బేల మండల కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే జోగు రామన్న ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వామన్, సంజీవ్ గుండావార్, మాజీ సర్పంచ్ రూప్‌రావు, ఘనశ్యామ్, గోడే అవినాష్, రమేష్ పటేల్, ఎండీ అఖిల్, రాక్రె విపిన్, బోక్రె శంకర్, ప్రమోద్ బోయర్, పాండురంగ్, గంభీర్, ఈశ్వర్, విలాస్, సీతారాం పాల్గొన్నారు.

## ఎస్డీఎఫ్ నిధుల్లో రూ.50 కోట్ల దోపిడీ..!

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ ఆరోపణ




నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

2017–2018 సంవత్సరానికి గాను మంజూరైనా ఎస్డీఎఫ్ రూ.210 కోట్లను జోగు రామన్న అలాగే ఆయన అనుచరులు, అధికారులు రూ.50కోట్ల నిధులు గోల్‌మాల్ చేసి ముడుపులు కట్టుకున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ ఆరోపించారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్డీఎఫ్ నిధుల్లో జరిగిన అవకతవకలు ఎమ్మెల్యే ఆయన అనుచరులు, అధికారులు సిగ్గు చేటుగా భావించాలన్నారు. ఎమ్మెల్యే బెదిరింపులకు అధికారులు ఎలాంటి తప్పు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఒకవేళ ఎమ్మెల్యే బెదిరింపులకు, డబ్బుకి లొంగి అధికారులు తప్పుడు పనులకు పాల్పడితే రాబోయే రోజుల్లో మీరే నష్టపోతారన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. ఒకటే పనిమీద రెండు పనులను చూపించి నిధులను మంజూరు చేసుకున్నారని ఆరోపించారు. ప్రతి పనిలో ఎంపీడీఓలకు ప్రొసీడింగ్స్ ఇచ్చి వారితోనే ఈ పనులకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కుట్రలో ఎంపీడీఓ కూడా బలి అవ్వాల్సి ఉంటుందన్నారు. బేల మండలంలోని చప్రాల గ్రామంలో ఒకటే పనిని 4 సార్లు రికార్డు చేసి నిధులను దారి మళ్లించారని అన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు జోగు రవి, దినేష్ మాటోలియ, ఆకుల ప్రవీణ్, మయూర్ చంద్ర, లోక ప్రవీణ్‌రెడ్డి, చిలుకూరి జ్యోతిరెడ్డి, రత్నాకర్‌రెడ్డి, కృష్ణయాదవ్, సోమ రవి, వేదవ్యాస్ మహేందర్, సుభాష్, రాజేష్, ముకుందరావు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కడెం



మండలంలోని పెద్దూర్, కొలాంగూడకు చెందిన మాజీ వార్డు సభ్యులు సిడం గంగారాం అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ వారి ఇంటికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. కొత్త మద్దిపడగకు, పాత మద్దిపడగకు చెందిన జాడి గంగవ్వ, కర్కల శేఖర్, అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంతో విషయం తెలుసుకున్న ఆయన వారి ఇంటికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధిలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ లక్ష్మీకాంత్ అన్నారు. శనివారం స్వచ్ఛ పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని జందాపూర్ గ్రామంలో నీటి ట్యాంకులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు నీటిని నింపుకోవాలని గ్రామస్తులకు సూచించారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెంది వ్యాధులను వ్యాపింపజేస్తాయని అన్నారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మురికి కాలువల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవిదాస్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- కోఆప్షన్ సభ్యుడు దత్తుహరి పటేల్



నవతెలంగాణ-కుభీర్

పేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోందని కోఆప్షన్ సభ్యులు దత్తుహరి పటేల్ అన్నారు. శనివారం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని గోడపూర్ గ్రామానికి చెందిన జోగదండే అనంద్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న ఆయనకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.50 వేల చెక్కు అదేవిధంగా సూర్యవంశీ లక్ష్మీబాయి రూ.13వేల 500 చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అనారోగ్యంతో ఆస్పత్రిలో బాధపడుతున్న వారికి ప్రభుత్వం కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దీంతో మంజూరు చేసిన ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి, మండల నాయకులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, హైమద్, బాపురావు పటేల్, సాయబ్ రావు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

- దుండగులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని దిమ్మదుర్తి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అందె పోశన్న అన్నారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేశారు. కుడిచేతు పూర్తిగా ధ్వంసం చేశారని పేర్కొన్నారు. శనివారం ఉదయం 6 గంటలకు విషయం తెలిసిన వెంటనే మామడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని అన్నారు. వెంటనే సీఐ నవీన్ కుమార్, లక్ష్మణచాంద ఎస్సై శ్రీకాంత్, సోన్ ఎస్సై రవీందర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తప్పవని అన్నారు. అందె పోశన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తునట్టు వెల్లడించారు. అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు రాములు సంఘటన స్థలానికి చేరుకొని దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో దైవంగా ప్రజలు భావిస్తుంటే సొంత దేశంలో దాడులు చేయడం సరికాదని మండిపడ్డారు.



## ఇన్సూరెన్స్ బాండ్‌ల అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని వినాయకచౌక్‌లోని వంట ఆచారీల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం సభ్యులకు ఇన్సూరెన్స్ బాండ్‌లను ఎమ్మెల్యే జోగు రామన్న అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వంట ఆచారంలో పరిజ్ఞానం పొందిన వారిని గుర్తించి, ఇన్సూరెన్స్ బాండ్‌లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక గడపగడపకు చేరేలా బీఆర్ఎస్ కార్యకర్తలు సైతం ముందుండి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, సీనియర్ నాయకులు సాజిదోద్దీన్, వంట ఆచారిల సంఘం అధ్యక్షులు కన్నాల దేవన్న, ఇర్ఫాన్ ఖాన్, గంగన్న, ఫెరోజ్, సుభాష్ పాల్గొన్నారు.

## రిమ్స్‌లో ఎంఆర్ఐ స్కానింగ్ ఏర్పాటుకు సిద్ధం

- రూ.11 కోట్ల 35 లక్షలతో ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్
- మిషన్ ఏర్పాటుకు పూజ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రతిపక్ష నాయకులు ఆదిలాబాద్ అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం టెక్నాలజీలో భారతదేశంలోనే స్ఫూర్తిగా నిలుస్తుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం రిమ్స్‌లో ఎంఆర్ఐ స్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రూ.11 కోట్ల 35 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఎంఆర్ఐ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్యులతో కలిసి ప్రారంభించారు. అలాగే మెడికల్ కాలేజ్ నూతన అడ్మిషన్ విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు మౌళిక వసతులను కల్పిస్తూ అందుబాటులోనే వైద్య విద్యను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది జిల్లాల్లో ఒకేసారి వైద్య కళాశాలలను సీఎం కేసీఆర్ ప్రారంభించుకొని వైద్యవిద్యలో చరిత్ర సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిమ్స్ వైద్యులు అశోక్, కళ్యాణ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, పట్టణ అధ్యక్షులు అజయ్, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, సాజిదోద్దీన్, రామ్ కుమార్ పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అరుగుల గంగయ్య(50) మద్యం మత్తులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఆదివారం మనవరాలి కేశకండన కార్యక్రమం ఉండటంతో బంధువులు వస్తారని మద్యం తాగొద్దని కుటుంబ సభ్యులు తెలిపారు. అయినప్పటికీ మళ్లీ తాగిరావడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో గ్రామ సమీపంలో చెట్టుకు తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నవతెలంగాణ-కుభీర్

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోస్లే మోహన్‌రావు పటేల్ అన్నారు. శనివారం పల్లె పల్లెకు బీజేపీ గడపగడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నిగ్వ, పాంగర్‌పాడ్ గ్రామాల్లో పర్యటించి, బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో భారీ వర్షాలకు, వరదలకు ముధోల్ నియోజకవర్గం అతలాకుతలం అయిందని అన్నారు. రైతులకు ఇప్పటి వరకు పంట నష్ట పరిహారం అందలేదని అన్నారు. ప్రభుత్వం రైతన్నలను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లాస్థాయి నాయకులు, మండలస్థాయి నాయకులు, గ్రామాధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వారంలో రెండు రోజులు డ్రై డేను పాటించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వారంలో రెండు రోజుల పాటు డ్రై డేను పాటించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. శనివారం పట్టణంలోని ఖుర్షీద్‌నగర్ కాలనీలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ డెంగ్యూ దోమలు వృద్ధి చెందే విధానం, నివారణ చర్యలు తదితర వాటిని ప్రజలకు తెలియజేశారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రజలు పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోజు రోజుకు డెంగ్యూ, మలేరియా కేసులు పెరుగుతున్నాయని అన్నారు. జిల్లాలో కేసులు తక్కువగా ఉన్నాయని, అయిన ప్రజలు జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వారం పది రోజుల పాటు మరింత అప్రమత్తంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, జిల్లా టీబీ అధికారి శ్రీకాంత్, వైద్య సిబ్బంది కాలనీవాసులు ఉన్నారు.

## నేరాలను అదుపు చేసేందుకే కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-బాసర

నేరాలను అదుపు చేసేందుకు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్టు ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కిర్గుల్(బి) గ్రామంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో సరైన వాహన పత్రాలు లేని 111 ద్విచక్ర వాహనాలు, నాలుగు కార్లు, 10 ఆటోలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వినోద్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాలలో అనుమానితులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. మోటార్ సైకిల్ నడిపే వారు సరైన వాహనపత్రాలను ఉంచుకోవాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండటంతో యువత ఆన్‌లైన్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో బాసర, ముధోల్ ఎస్సైలు, గణేష్, సాయికుమార్ పోలీస్ సిబ్బంది, సర్పంచ్ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
ఆదివారం | సెప్టెంబర్ 17, 2023 | www.navatelangana.com

## ఎన్టీఆర్ జిల్లాలో భట్టుపల్లి వాసి మృతి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



మండలంలోని భట్టుపల్లి గ్రామానికి చెందిన పిర్సింగుల సాయి(26) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సాయి కాగజ్‌నగర్‌కు చెందిన ఐదుగురు స్నేహితులతో కలిసి హైదరాబాదు మీదుగా విజయవాడకు కారులో వెళ్లారు. నందిగామ సమీపంలో డివైడర్‌కు కారు ఢీ కొట్టడంతో కారు ముందు సీట్లో కూర్చున్న పిర్సింగుల సాయి రోడ్డుపై ఎగిరిపడి తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా స్నేహితులు గాయాలపాలవడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. భట్టుపల్లి గ్రామానికి చెందిన సాయి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

## ఏకలవ్య విద్యార్థి అదృశ్యం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



మండలంలోని ఏకలవ్య పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కాపువాడకు చెందిన పంగ సుమంత్ కుమార్(14) అదృశ్యమయ్యాడు. విద్యార్థి తండ్రి అంజయ్య, రూరల్ ఎస్సై సోనియ తెలిపిన వివరాల ప్రకారం... సుమంత్ శనివారం ఉదయం 10.30 గంటల సమయంలో పాఠశాల అవరణలో ఉన్న ట్రాక్టర్ డ్రైవర్ సెల్ ఫోన్ నుంచి తండ్రికు ఫోన్ చేశాడు. ఈ రోజు తన పుట్టిన రోజని, పాఠశాలకు రావాలని తండ్రికి కోరారు. దీంతో తండ్రి తర్వాత పాఠశాలకు వస్తానని తండ్రి చెప్పాడు. అనంతరం పాఠశాలలో సుమంత్ కనిపించడం లేదని హౌజ్ మాస్టర్ రవి తండ్రికి సమాచారం ఇచ్చాడు. దీంతో తమ బంధువుల ఇళ్లల్లో ఆరా తీసినా ఆచూకి లభించలేదు. ఈ మేరకు కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు విద్యార్థి తండ్రి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-కెరమెరి

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అనార్పల్లి సర్పంచ్ రాథోడ్ శేషారావు అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం ఆరవ రోజుకు చేరుకున్న సందర్భంగా సమ్మెకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ ఈ సందర్భంగా రాథోడ్ శేషారావు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సీఐటీయూ మండల కన్వీనర్ కుటికెల ఆనంద్ రావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం, రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ఆగస్టు 18న ఐసీడీఎస్ మంత్రి అంగన్‌వాడీ సంఘాలతో చర్చలు నిర్వహించి, అనేక అంశాలపైన నిర్దిష్టంగా హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. మంత్రి హామీ ప్రకారం గతంలో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. ఆగస్టు 25న ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ సగం తగ్గించి, టీచర్లకు రూ.లక్ష, హెల్పర్స్కు రూ.50,000లు ప్రకటించారని పేర్కొన్నారు. మిగిలిన వేతనాల పెంపు ఇతర అంశాలు పరిష్కారం చేయలేదని వాపోయారు. ప్రభుత్వమే చర్చలకు పిలిచి, నిర్దిష్ట హామీలు ఇచ్చినప్పటికీ, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. మరో గత్యంతరం లేక అంగన్‌వాడీ ఉద్యోగులు రాష్ట్రంలో నిరవధిక సమ్మెకు సిద్ధం అయ్యారని తెలిపారు. చట్టబద్ధంగా, న్యాయంగా పోరాటం చేస్తున్న వారిపైన ప్రభుత్వం బెదిరింపు చర్యలకు పాల్పడడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అనసూయ, మంజుల సావిత్రి, సరోజ,లింగుబాయి అనిత సరోజ, సరిత, కవిత, జానాబాయి పాల్గొన్నారు.




**సిర్పూర్(టి) :** అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె శనివారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వెలిశాల కృష్ణమాచారి పాల్గొని మాట్లాడుతూ మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్‌వాడీ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. మంత్రి జరిపిన చర్చల్లో రెగ్యులరైజేషన్, కనీస వేతనం, ఇతర డిమాండ్లు లేవని, బ్రతికున్నప్పుడు కావాల్సిన వాటిని వదిలిపెట్టి చనిపోయిన తర్వాత దహన సంస్కరణల నిమిత్తం డబ్బులు ఇస్తామని చెప్పడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ నాయకులు ఉమాదేవి, అర్చన, విమల, శాంత, సరస్వతి, హేమలత, వనమాల, జ్యోతి పాల్గొన్నారు.

**రెబ్బెన :** మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆరో రోజు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. గత 48 సంవత్సరాల నుంచి ఐసీడీఎస్ ప్రాజెక్టులో తెలంగాణ రాష్ట్రంలో 70 వేల మంది ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం శ్రమదోపిడికి గురిచేస్తుందని, వీరందరిని శరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు బెదిరింపులు మానుకొని రాష్ట్ర జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హెచ్చరించారు.

## పర్యావరణాన్ని కాపాడేంఉకు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ శాసనసభ్యులు ఆత్రం సక్కుతో కలిసి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందామని అన్నారు. అన్ని పండుగలను అన్ని వర్గాల ప్రజలు మతసామరస్యంతో కలిసికట్టుగా వేడుకగా నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తాము చేసే పని ప్రారంభించే ముందు ఎలాంటి విఘ్నాలు కలగవద్దని వినాయకుడిని పూజిస్తారని, మన జిల్లాలో ప్రారంభించే ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా సకాలంలో పూర్తి కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం కలుషితమవుతుందని, నివారణ దిశగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని కోరారు. పర్యావరణ సంరక్షణ కోసం జిల్లాలో కాలుష్య నివారణ సంస్థ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం మట్టి గణపతుల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్

నవతెలంగాణ-సిర్పూర్(టి)

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్లకు ఈ నెల 23వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు కుమురంభీం జిల్లా డీసీఓ పోలోజు బాలరాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల కోసం 2023-24 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి ప్రవేశ పరీక్ష రాసి నాల్గవ ఫేస్‌లో సీట్లు రాని వారు, ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు బ్యాక్‌లాక్ సీట్ల కోసం పరీక్షలు రాసి ఐదో ఫేస్ వరకు సీట్లు రాని అభ్యర్థులు, ఐదో తరగతి, ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు గురుకులాల్లో ప్రవేశం పొంది అనివార్య కారణాల వల్ల అడ్మిషన్ రద్దు చేయించుకున్న అభ్యర్థులకు ఈ నెల 23వ తేదీన సాంఘీక సంక్షేమ బాలురు, బాలికల గురుకుల పాఠశాల లక్సెట్టిపేటలో స్పాట్ అడ్మిషన్‌లు జరుగుతుందని, అభ్యర్థులు సీట్ల కొరకు ఎదురుచూసే అభ్యర్థులు ఈ స్పాట్ అడ్మిషన్‌లకు హాజరుకావాలని, స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరయ్యే వారు బ్యాక్‌లాక్, వీటీజీ, బీఎల్‌పీ సెట్ 2023కు సంబంధించిన హాల్‌టికెట్, అడ్మిషన్ అలాట్‌మెంట్ రిజిస్ట్రేషన్ కౌన్సిలింగ్‌కు తీసుకురావాలని తెలిపారు. స్పాట్ అడ్మిషన్‌లు కేటాయించే సమయంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన శారీరక వికలాంగులకు అర్ఫన్ విద్యార్థిని, విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఒరిజినల్, జిరాక్స్ పత్రాలతో హాజరుకావాలని ఆయన సూచించారు.

## విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన కల్గిఉండాలి



నవతెలంగాణ-రెబ్బెన

విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన కల్గిఉండాలని ఆసిఫాబాద్ షీ టీమ్ ఇన్‌ఛార్జి సునీత అన్నారు. జిల్లా ఎస్పీ కె సురేష్‌కుమార్ ఐపీఎస్, అదనపు ఎస్పీ(అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు శనివారం సింగరేణి కాలరీస్ హైస్కూల్ రెబ్బెనలో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ విద్యార్థినిలు, మహిళలపై హింస, ఇవిటీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైన గురైతే వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలన్నారు. షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నెంబర్ 8712670564ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి, కె భాస్కర్, హన్మంతు, ఉపాధ్యాయులు, యాజమాన్యం, షీ టీం సభ్యులు స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మాక్ పోలింగ్

నవతెలంగాణ-రెబ్బెన

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ ఓటు అత్యంత ప్రాధాన్యతమైనదని, ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చిందన్నారు. అటువంటి విలువైన ఓటు వేసే విధానాన్ని తెలుసుకోవాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని, ఓటు వృథా కాకుండా చూసుకోవాలన్నారు. నాయకుని ఎన్నికలో యువత ప్రాధాన్యత ఎంతో ఉంటుందని, ఎటువంటి ప్రలోబాలకు గురికాకుండా ఓటు వేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఓటుపై విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సతీష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని కదిలి శ్రీశ్రీమాతా అన్నపూర్ణేశ్వరీ సహిత పాపహరేశ్వర స్వామి ఆలయ హుండీని శనివారం లెక్కించారు. టికెట్ల ద్వారా రూ. 2లక్షల 58వేల 676, హుండీలో రూ. 4లక్షల 47వేల 765 ఆదాయం వచ్చినట్లు ఇన్‌చార్జీ ఈఓ రంగు రాంకిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకట్‌రావు పటేల్, కుస్లి గ్రామ సర్పంచ్ ఒడ్డెరి స్వరూప భూమేష్, ఆలయ ధర్మకర్తలు అల్లూరి రమేష్, చంద్రశేఖర రెడ్డి, లింగన్న, పురుషోత్తం రెడ్డి, ఆలయ పూజారులు శంకర్, పంచాక్షరి పాల్గొన్నారు.

# తెలంగాణ పంచాయతీలు దేశానికి ఆదర్శం

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, కలెక్టర్ బొర్కాడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ పంచాయతీలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మి పునరుద్ఘాటించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 15 గ్రామ పంచాయతీలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక కాగ జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అదనపు కలెక్టర్ దీపక్ తివారిలతో కలిసి అవార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక నిధులు కేటాయిస్తుందన్నారు. పంచాయతీలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీలలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఎంతో బాగా పనిచేస్తున్నారని కితాబునిచ్చారు. ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలోని పంచాయతీల ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పంచాయతీల్లో అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. చిన్న గ్రామ పంచాయతీల ఏర్పాటుతో అభివృద్ధి మరింత సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని రమాదేవి, జడ్పీటీసీలు నాగేశ్వరరావు, అజయ్ కుమార్, ఎంపీపీలు మల్లికార్జున్ పాల్గొన్నారు.

**ఉత్తమ గ్రామపంచాయతీలు ఇవే**

స్వచ్ఛభారత్ 2023 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 15 గ్రామ పంచాయతీలను ఉత్తమమైన వాటిగా ఎంపిక చేశారు. ఆయా పంచాయతీల సర్పంచులు కార్యదర్శులను సన్మానించారు. ఎంపికైన వాటిలో ఆసిఫాబాద్ మండలం అడ, చింతల మానేపల్లి మండలం రవీంద్ర నగర్ 2, జైనూర్ మండలం మార్లవాయి, కాగజ్‌నగర్‌లోని దుర్గనగర్, రెబ్బెన మండలం కొండపల్లి, వాంకిడి మండలం జైత్‌పూర్, జంగాం, కాగజ్‌నగర్ మండలం ఈస్గాం, సిర్పూర్(టి) మండలం వేంపల్లి, వాంకిడి మండలం ఇందాని, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మండలం నజ్రుల్‌నగర్, రెబ్బెన మండలం గోలేటి టౌన్‌షిప్, సిర్పూర్(టి), వాంకిడి గ్రామాలు ఉన్నాయి.

## మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ



నవతెలంగాణ-రెబ్బెన

గోలేటి డిస్పెన్సరీ సమీపంలోని బస్టాండు ఆవరణలో శనివారం గ్రామస్తులకు, పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలకు, సింగరేణి కుటుంబీకులకు బెల్లంపల్లి ఏరియా జీఎం డి రవిప్రసాద్ మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలన్నారు. జలవనరులు కలుషితం, మానవ మనుగడకే కాకుండా సకల జీవులకు ప్రాణాంతకంగా మారుతుందన్నారు. అందుకే క్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలనుకాకుండా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఆయన కోరారు. మట్టి విగ్రహాల నిమజ్జనంతో జలవనరులు కలుషితం కావని వివరించారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస్‌రావు, ఎస్ఓటు జీఎం మచ్చగిరి నరేందర్, పీఓ ఎన్ సత్యనారాయణ, గోలేటి ఓసీపీఓ ఉమాకాంత్, డీజీఎం సివిల్ సతీష్‌బాబు, సెక్రటరీ మేనేజర్ వరప్రసాద్, ఇన్విరాల్‌మెంట్ అధికారి హరీష్ పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్యయత్నం

నవతెలంగాణ-చింతలమానేపల్లి

గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్యయత్నం చేసిన ఘనట మండలంలోని బాలాజీ అనుకోడ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దుర్గం దయాకర్ తన భార్యతో మనస్పార్ధాలు రావడంతో పుట్టింటికి వెళ్లిపోయింది. పిలిచిన రావడానికి నిరాకరించింది. దీంతో శనివారం గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే కాగజ్‌నగర్‌లోని ప్రైవేటు అస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుందన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- ఎన్నికల స్ట్రాటజీ కమిటీ చైర్మన్ ప్రేం సాగర్‌రావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎన్నికల స్ట్రాటజీ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు ధీమావ్యక్తం చేశారు. చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు బూరుగూడ వద్ద ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి బైక్ ద్వారా వచ్చి అంబేద్కర్, కుమురం భీం విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తన రాజకీయ అరంగేట్రం ఆసిఫాబాద్‌లోనే ప్రారంభమైందని, ఉమ్మడి జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానని తెలిపారు. నియోజకవర్గ టికెట్ పార్టీని నమ్ముకొని ఉన్న వారికే వస్తుందన్నారు. కొంతమంది కార్యకర్తలు గందరగోళం సృష్టించే పని చేస్తున్నారని, అలాంటి వారిపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గణేష్ రాథోడ్, కాంగ్రెస్ నాయకులు సత్తయ్య, సోమయ్య, వెంకటేష్, నిజాం, వాసుదేవ్, అసద్, ఖలీమ్ పాల్గొన్నారు.

## పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

నవతెలంగాణ-రెబ్బెన

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని సీపీఐ రెబ్బెన మండల కార్యదర్శి దుర్గం రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా శనివారం గోలేటిలోని సీపీఐ కార్యాలయం ఎదుట పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రాంతంలో దొరల గాడిలను భూస్వామ్య వ్యవస్థ వెట్టిచాకిరికి వ్యతిరేకంగా నిజాం అరాచకాలను ఎదురించి సీపీఐ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందన్నారు. పోరాటంలో కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు సుమారు 4500 మంది ప్రాణాలను త్యాగం చేశారన్నారు. కమ్యూనిస్టులు భూస్వాములను ఎదురించి ఎన్నో ఎకరాలను ప్రజలకు పంపిణీ చేశారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరవీరుల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సయ్య, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రహీం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సయ్య, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రెహీమ్, మండల అధ్యక్షుడు రవికుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పూదరి సాయి, మండల అధ్యక్షుడు జాడి సాయి, మండల కార్యదర్శి బాలునాయక్, నాయకులు సాగర్‌గౌడ్, షెకిల్, అరవింద్ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 25 నుండి సమ్మె

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 25 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. శనివారం ఆశ వర్కర్లతో కలిసి జిల్లా వైద్యాధికారి కార్యాలయ సిబ్బంది సత్యనారాయణకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18000 చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో 28 వేల మంది పనిచేస్తున్నారన్నారు. వైద్య సేవలో ముఖ్యపాత్ర పోషిస్తున్నప్పటికీ కనీస వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలు బడుగు, బలహీన వర్గాలకు చెందినవారన్నారు. కరోనాను నియంత్రించడంలో కీలక పాత్ర పోశించారన్నారు. ఉద్యోగ భద్రత, స్థిర వేతనం కోసం సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, లేని పక్షంలో ఈనెల 25 నుండి నిరవధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఆశ వర్కర్లు గౌరీ బాయ్, పంచశీల, శోభ, మాధవి, కవిత, స్వప్న లక్ష్మీ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన ఎన్నారై

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని బాలాజీ అనుకోడ గ్రామనికి చెందిన వాఘాడే చందాస్ గత మంగళవారం రోజున చనిపోయారు. అదే గ్రామానికి చెందిన ఎన్నారై జాడే చంద్రశేఖర్, వారి కుటుంబానికి, మానవసేవే, మాధవసేవ సమితి ద్వారా రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందించరు. ఈ కార్యక్రమంలో మానవసేవే, మాధవ సేవ సమితి అధ్యక్షులు లోడెల్లి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి జునుగారి శేఖర్, ఉపాధ్యక్షులు బోర్కుట్ వెంకన్న, దయానంద్ పాల్గొన్నారు.

## కార్యాలయ ఏర్పాటుకు భవనాల పరిశీలన

నవతెలంగాణ-బోథ్

నూతన మండలంగా సొనాల ఏర్పాటు కావడంతో ప్రభుత్వ కార్యాలయ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భవనాలను పరిశీలించారు. శనివారం గ్రామంలోని వసతి గృహం, జీపీ అదనపు భవనం, సొసైటి గోదాం, నూతన పాఠశాల భవనాలను పరిశీలించారు. అనతతరం బోథ్ మండల కేంద్రంలోని ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుభాష్‌చంద్ర, డిప్యూటీ తహసీల్దార్ రాథోడ్ ప్రకాష్ పాల్గొన్నారు.

## చైతన్య సదస్సును విజయవంతం చేయండి

నవతెలంగాణ-జన్నారం



బేడ బుడగ జంగాల చైతన్య సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తిరునాళ్ల గంగన్న అన్నారు. శనివారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించే బేడ బుడగ జంగాల చైతన్య సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేడ బుడగ జంగాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. ఈ చైతన్య సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి అన్ని జిల్లాల్లోని బేడ బుడగ జంగాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం రవి, ఉపాధ్యక్షుడు గంగన్న, గౌరవ అధ్యక్షులు విభూది రాజు, కడమంచి శేఖర్ ప్రధాన కార్యదర్శి, ఎదురుగట్ల గంగాధర్, కోశాధికారి ఇర్నాలఆశాన్న, సాయికుమార్, కార్యదర్శి ఊబిది శంకర్, ఊబిది, గంగారాం, గంధం గంగారం, ఇర్నాల సాయికుమార్ పాల్గొన్నారు.

## 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-జన్నారం



మండల కేంద్రంలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ఆంధోలన మరింత తీవ్రతరం చేస్తామని మున్నూర్ కాపు సంఘం మండల అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 20 రోజులుగా, దీక్ష చేస్తున్న సామాజికవేత్త భూమాచారికి ఆ సంఘం నాయకులు, సభ్యులు మద్దతు తెలిపాలరు. ప్రభుత్వం మంగళవారం లోపు స్పందించకుంటే ఆందోళన చేస్తామన్నారు. విద్యుత్ సమస్యలు తీరాలంటే తప్పనిసరిగా మండల కేంద్రంలో 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు, పూదరి నరసయ్య, భూమన్న, ఉప్పు చంద్రశేఖర్, కొంతం శంకరయ్య, లెక్కల మల్లయ్య, కాసెట్టి వెంకన్న, కమ్మల సత్తయ్య పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

● కార్పొరేట్ జీఎం జక్కం రమేష్

నవతెలంగాణ-నస్పూర్

2024-25 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జనరల్ మేనేజర్ కార్పొరేట్, ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ జక్కం రమేష్ పేర్కొన్నారు. శనివారం సింగరేణి గెస్ట్ హౌస్‌లోని సమావేశ మందిరంలో ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్ ఏరియా గనుల ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం టార్గెట్ కమిటీ పర్యటన ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు శ్రీరాంపూర్‌లోని వివిధ గనులు సాధించవలసిన బొగ్గు ఉత్పత్తి, ఓబీ తొలగింపు లక్ష్యాలను కార్పొరేట్ టార్గెట్ కమిటీ నిర్ణయిస్తుంది. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను, బొగ్గు నాణ్యతను ఉత్పత్తి సాధించేందుకు అవసరమయ్యే యంత్రాలు, పని స్థలాలు, పరికరాలు, కావలసిన స్పేర్ పార్ట్‌ల గురించి కూడా కమిటీ సభ్యులు క్షుణ్ణంగా చర్చించారు. అదేవిధంగా బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ, దాని కోసం ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం మొదలగు అంశాల పై చర్చించారు. జనరల్ మేనేజర్ కార్పొరేట్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ జక్కం రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే వచ్చే ఏడాది కూడా శ్రీరాంపూర్ ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న భూగర్భ, ఉపరితల గనులు తమ యొక్క ఉత్పత్తి లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధిస్తాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎం సర్వే రవి, ఎస్ఓ టూ జీఎం కె రఘు కుమార్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఏం శ్రీనివాస్, పురుషోత్తమరెడ్డి, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, ఏజెంట్లు ఏపీ రెడ్డి, గోపాల్ సింగ్, రాముడు, కార్పొరేట్ టార్గెట్ కమిటీ సభ్యులు ఏజీఎం ఐఈబి. రవి, డీజీఎం ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ శ్యాంసుందర్, అడిషనల్ మేనేజర్ క్వాలిటీ వినోద్ కుమార్, డీవై మేనేజర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించేందుకే న్యాయవిజ్ఞాన సదస్సులు

● జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అసదుల్ల షరీఫ్



నవతెలంగాణ-దండేపల్లి

ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకే న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్టు లక్షెట్టిపేట్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ తెలిపారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని, కోర్టులో కేసులపై కొట్లాడలేని వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. చట్టాల గురించి తెలియకపోవడం వల్లే ప్రజలు నేరాలకు పాల్పడుతున్నారని, క్రయ విక్రయాలు, లావాదేవీలలో మోసాలకు గురువుతున్నారని, వివాదాలలో ఇరుక్కుని ఆస్తుల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. అందుకే గ్రామాలలో న్యాయ సలహాలు అందించడానికి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కల్తీ విత్తనాల వల్ల రైతులు నష్టపోయిన క్రమంలో వారు పరిహారం పొందడానికి వీలుగా వినియోగదారుల హ క్కుల గురించి చైతన్యం తెస్తున్నట్టు తెలిపారు. లోక్ అదాలత్, మెగా లోక్ అదాలత్‌ల ద్వారా రాజీకి వీలున్న క్రమినల్ కేసులతో పాటు అన్ని సివిల్ కేసులను వాయిదాలతో నిమిత్తం లేకుండా ఇరు వర్గాలు రాజీకి ముందుకు వస్తే వాటిపై తుది తీర్పు నిస్తామని, దీనిపై తిరిగి అప్పీలుకు ఆస్కారం ఉండదని, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే ఉభయులూ కేసులో విజయం సాధిస్తారని, కేసుల సంఖ్య తగ్గి ప్రభుత్వంపై భారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకురు సురేందర్, సర్పంచ్ అక్కల దేవేంద్ర న్యాయవాదులు రాజేశ్వరరావు, అక్కల శ్రీధర్, భూమారెడ్డి, గాండ్ల సత్యనారాయణ, రెడ్డిమల్ల ప్రకాశం, చుంచు తిరుపతి పాల్గొన్నారు.

# వేతన ఒప్పందపై పార్లమెంటులో చర్చించాలి




నవతెలంగాణ-నస్పూర్

దేశవ్యాప్త బొగ్గు గని వేతన ఒప్పంద సమస్యపై పార్లమెంట్లో లేవనెత్తాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఆర్పీ-1 గనిలో ఫిట్ కార్యదర్శి తొడె సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్త కార్మికుల పట్ల కక్షతోనే డీపీఈ నిబంధనలను రూపొందించారని, దాని ఆధారంగానే అధికారుల సంఘం కోర్టుకు వెళ్లిందని అన్నారు. దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే ఈ పార్లమెంట్ సమావేశాల్లో బొగ్గు గని కార్మికులపై చర్చ జరిపి వేతనాల చిచ్చుకు కారణమైన డిపిఈ నిబంధనలను ఎత్తివేయాలని హెచ్చరించారు. లేదంటే అక్టోబర్ 5 ,6, 7 ,తేదీలలో ఇచ్చినటువంటి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేస్తామన్నారు. వినతి పత్రాలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వ కోల్ బెల్ట్ ప్రజాప్రతినిధులు స్వంతింటి కలపై కార్మిక సమస్యలపై శాసన సభలో మాట్లాడకుండా తమ గొప్పలు చెప్పుకున్నారని, చివరకు కార్మికుల వేతనాలపై అధికారులు కోర్టుకు వెళ్లిన విషయంపై, కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి బొగ్గు దిగుమతిని తప్పనిసరి చేసిన ఆదేశాలను వెనక్కి తీసుకునేలా పార్లమెంటులో లేవనెత్తాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి ఇచ్చే బకాయిలను ఇప్పిచ్చి సంస్థను ఆర్థికంగా కాపాడాలని, లేదంటే బయటకు అప్పుగా వెళ్లే పరిస్థితి వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు. సమస్యలపై అనునిత్యం కార్మికులకు అవగాహన కల్పిస్తున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ను కార్మికులు ఆదరించాలని కార్మికులను కోరారు. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు మిడివెల్లి శంకర్, కార్యదర్శి గోదారి భాగ్యరాజ్, అధ్యక్షులు గుల్ల బాలాజీ, పేరుక సదానందం, పెండ్యాల బాలకష్ణ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీఉద్యోగులకు, ఎన్ఎస్‌యూఐ మద్దతు



నవతెలంగాణ-జన్నారం

గత ఆరు రోజులుగా అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు శనివారం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సోహెల్‌షా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతు పిల్లలకు మోదటి ఒడి అమ్మ ఒడి ఐతే, రెండో ఒడి అంగన్వాడీ అని అన్నారు. గత ఆరు రోజులుగా సమ్మె కొనసాగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరు ఎత్తనట్టుగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అనంతరం ఎన్ఎస్‌యూఐ అధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యోగులకు మధ్యాహ్న భోజనం ఏర్పటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల్, అజ్మత్ ఖాన్, కెమెరా రాకేష్, రఘువర్ధన్, సుమిత్, గణేష్, రాజేష్, వంశీ, శ్రీకాంత్, తిరుపతి పాల్గొన్నారు.

**కాసిపేట :** తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ అధికారంలో వస్తేనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం అవుతాయి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెల్లంపల్లి నియోజకవర్గ ఇంఛార్జి కొయ్యల ఏమాజి అన్నారు. గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్సల కాసిపేట్ దీక్షా శిబిరాలను సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా వారి సమస్యలు పరిష్కారం చేస్తామని అధికారంలో వచ్చిన కేసీఆర్ గద్దెనెక్కిన తర్వాత మర్చిపోయారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులను ఎమ్మెల్యేలుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గోవర్ధన్, కన్నెపల్లి మండల అధ్యక్షుడు రామయ్య యాదవ్, పెద్దపల్లి శంకర్, పోశం, కాలాలి కృష్ణ, అంగన్‌వాడీల సంఘం నాయకులు భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

**తాండూర్ :** అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ), ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 6వ రోజు చేరింది. టీచర్స్, హెల్పర్స్ ఆల్ ఇండియా కమిటీ సభ్యురాలు త్రివేణి, సీఐటీయూ కుమురంభీం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోళ్ల విజయలక్ష్మి, లీలావతి, పూలావతి, మీనా, శారదా, విజయ లక్ష్మి, సువర్ణ పావని, శ్యామల పాల్గొన్నారు.

# సమ్మె బాట పట్టనున్న మధ్యాహ్న భోజన కార్మికులు



నవతెలంగాణ-నస్పూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 28వ తేదీ నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తెలిపారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ)ఆధ్వర్యంలో శనివారం అదపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ కార్యాలయం సూపరిండెంట్ అధికారులకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం(సీఐటీయు)జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టె నిర్వాహకుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మా సమస్యలు పరిష్కరించాలని అనేక ఆందోళన, పోరాటాలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదని, ప్రభుత్వం పెంచిన రూ.రెండు వేల వేతనం సంవత్సరం గడిచిన చెల్లించలేదని వాపోయారు. ఒక వైపు రోజు రోజుకి నిత్యావసర సరుకులు, కూరగాయలు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, ప్రభుత్వం చెల్లించే బిల్లులు మాత్రం మాకు సరిపోవడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెరిగిన వేతనాలు, పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని అన్నారు. పెరిగిన ధరలను అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, కొత్త మెనూకి బడ్జెట్ పెంచాలని, కోడి గుడ్డును ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పీఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, వంట పాత్రాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని,సెప్టెంబర్ 27వ తేదీ లోపు మా సమస్యలు పరిష్కరం చేయకపోతే 28వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రబియా, సరిత, పోసక్క, రఫియా, తిరుపతి, పద్మ, పాల్గొన్నారు.

# సమ్మెకు కార్మికులు సిద్ధంగా ఉండాలి



నవతెలంగాణ-నస్పూర్

డీపీఈ గైడ్‌లైన్స్ ప్రకారం కార్మికుల జీతాలు పెంపుదల జరిగిందని, దానికి వ్యతిరేకంగా జాతీయ సంఘాలు దేశవ్యాప్తంగా అక్టోబర్ 5, 6, 7 తేదీలలో సమ్మె చేయడానికి నిర్ణయించాయని కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శనివారం ఎస్ఆర్పీ-3 గనిలో ఫిట్ కార్యదర్శి మురళి చౌదరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. 11వ వేజ్ బోర్డు అమలుపై కోలిండియాలోని అధికారుల సంఘం డీపీఈ గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకంగా కార్మికుల జీతాలు పెంచారని, కాబట్టి కొత్త జీతాలను నిలుపుదల చేయవలసినదిగా ఢిల్లీ, జబల్పూర్ హైకోర్టులలో కేసు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 11వ వేజ్‌బోర్డుకు సంబంధించిన ఏరియర్స్‌ను ఈ నెల 21వ తేదిన చెల్లిస్తున్నారని, కోల్ ఇండియాలో కార్మికులు, సింగరేణిలో అధికారులకు చెల్లిచినట్లు కార్మికులకు కూడా అలవెన్స్‌పై ఇన్‌కాం టాక్స్‌ను యాజమాన్యమే చెల్లించాలని, సింగరేణిలో గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలలో 35 శాతం లాభాల వాటాని ప్రకటించి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి మోతుకూరి కొమరయ్య, ఏరియా కార్యదర్శి కామెర వేణు, పిట్ కార్యదర్శి మురళి చౌదరి, ఉపాధ్యక్షులు అంబాల రవి, అసిస్టెంట్ సెక్రటరీ మల్లేష్, ఆర్కే-5 కార్యదర్శి గునిగంటి నరసింగరావు, కాంట్రాక్టు కార్మిక సంఘం బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు రాచర్ల రవీందర్, విక్కీ, ఆడెపు సురేష్, ప్రణీత్ తేజ, పోశం, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని 29 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో 13వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2022 డిసెంబర్ 20 నుంచి మార్చి 31 2023 వరకు రూ.12 కోట్ల 92 లక్షల 76,358 ఖర్చుతో వివిధ రకాల పనులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎస్ఆర్పీలు, వీఎస్‌లు గ్రామాల్లో పనులను తనిఖీ చేశారు. పనుల్లో జరిగిన అవకతవకలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడుతూ పలు పనుల్లో తేడాలు కనిపించడంతో వాటిని సవరించుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడితే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాదాడి సరోజన, అడిషనల్ డిఆర్డిఓ దత్తారావు, జిల్లా విజిలెన్స్ అధికారి సురేష్, అంబుడ్స్ పర్సన్ దుర్గం శివరాం, క్వాలిటీ కంట్రోల్ చంద్రశేఖర్, ఎస్‌టీఎం నరేందర్, ఎస్ఆర్పి రవి, ఎంపీడీఓ రమేష్, ఏపీఓ రవీందర్, ఈసీ విలాస్ వర్మ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.



## మండల స్థాయి పద్య నాటక పోటీలు

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి నాటక, పద్య పాటల పోటీలను శనివారం మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. పోటీలలో నాటక రంగంలో సదా టీం, కేజీబీవీ తాండూర్ పద్యాల పోటీలలో రామగిరి హర్షిత జడ్పీహెచ్ఎస్ అచలాపూర్ ప్రథమ స్థానంలోనిలిచారు. పాటల పోటీలలో రామగిరి హర్షిత జడీహెచ్ అచూలాపూర్, బి.నందిని కేజీబీవీ తాండూర్ సంయుక్తంగా ప్రథమ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 21న మంచిర్యాలలో జిల్లాస్థాయిలో నిర్వహించబోయే పోటీలలో పాల్గొంటారని ఎంఈఓ తెలిపారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు. పోటీలకు బలాపురం విద్యాసాగర్, బి.అశోక్, రవి, సుమన న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎస్ఓ సుమన చైతన్య పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి మోడల్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాల ఫస్టియర్ విద్యార్థి ప్రశాంత్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య తెలిపారు. లక్షెట్టిపేటలో ఇటీవల జరిగిన జిల్లా అథ్లెటిక్ పోటీల్లో హై జంప్ విభాగంలో స్టేట్ సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని ఆయనతో పాటు వ్యాయమ ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్, అధ్యాపకులు అభినందించారు.

## మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

● బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

నవతెలంగాణ-తాండూర్

మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శనివారం బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి, పెరికపల్లి గ్రామాలలోసిసి రోడ్ల నిర్మాణాలకు, మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళ సభ్యులకు రుణ సహాయం అందిస్తుందని తెలిపారు స్త్రీనిధి, పావుల వడ్డీ వంటి రాయితీ రుణాలను అందిస్తుందిన్నారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళా సంఘాలు క్రమం తప్పని సమావేశాలు నిర్వహించుకుంటూ అభివృద్ధిలోకి రావాలన్న ఉద్దేశంతో మహిళా సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాణి-సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ, ఇప్ప రావు, సర్పంచులు సురేష్, పద్మావతి, రాయమల్లు, అశోక్ గౌడ్, ప్రమీల గౌడ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి లక్ష్మణ్ పాల్గొన్నారు

## సీపీఐ ఆధ్వర్యంలో ఊరూరా జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-తాండూర్

75వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని బెల్లంపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. అంకుశం గ్రామంలో మాలశంకర్ గౌడ్ ఎగరవేయగా బొంతల లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ కార్యదర్శి బొంతల హనుమంతు, మూల అరుణ్, ప్రవీణ్, డంకా మనోహర్, సతీష్, అరవింద్, రమేష్, మహేందర్ పాల్గొన్నారు. రంగపేట గ్రామంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ జెండా ఆవిష్కరించగా శాఖ కార్యదర్శి జూపాక సురేందర్, జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం, జూపాక సరోజ, ఇడిగిరాల పోశం, సువర్ణ, సుజాత, రాజమ్మ కాంత, భోగి రాజేశ్వరీ, సుగుణ, లక్ష్మీ పాల్గొన్నారు. మాలగురజాలలో జెండా ఆవిష్కరణలో జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం, శాఖ కార్యదర్శి గోమాస గంగారం, దుగుట తిరుపతి, మెరుగు పోశం, పి విజయ్, శ్రీనివాస్, గోమాస శంకర్ పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించాలి

నవతెలంగాణ-నస్పూర్

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులనే పూజించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి అన్నారు. శనివారం మట్టి విగ్రహాలతో పాటు మారెడు కాయ, దళములను ఆయన పంపిణీ చేశారు. సాంప్రదాయాలను పాటిస్తూనే పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏజీఎం మురళీధర్, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, డీజీఎం ఐఈడి చిరంజీవులు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

**రామకృష్ణపూర్ :** ఆర్‌కేఓసీపీ ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు శనివారం ఓసీ గనిపై మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కెమికల్స్‌తో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, నదులలో నిమజ్జనం నీరు కలుషితం అవుతున్నారు.

**కాసిపేట :** మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. పర్యావరణ పరిక్షణలో భాగంగా విద్యార్థులో మట్టి గణపతులను తయారు చేయించామని ఉపాధ్యాయులు తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండ శాంకరి, కృష్ణ గోపాల్, అర్చన, మాధవి లత, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఎస్‌పీ మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్

నవతెలంగాణ-మందమర్రి

బీఎస్‌పీ మండల ప్రధాన కార్యదర్శిగా చిలుకల శ్రీకాంత్‌ను ఆ పార్టీ నియమించింది. శనివారం మందమర్రి బీఎస్‌పీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రవీందర్ ఏర్పాటు చేసిన సమావేశానికి చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు తుంగపిండి రమేష్ హాజరై చిలకల శ్రీకాంత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తుంగపిండి రమేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఎస్పీ అధిక మెజార్టీతో గెలుస్తుందని చెన్నూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఓటమి కాయమన్నారు. ఈ కార్యక్రమంలో సైదుల శ్రీనివాస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, ఆరె వరుణ్ నియోజకవర్గ కార్యదర్శి, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీనివాస్, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేకే డిస్పెన్సరీని పరిశీలన

నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి కేకే డిస్పెన్సరీని ఏరియా జీఎం మనోహర్ శనివారం పరిశీలించారు. సింగరేణి ఉద్యోగులకు ఎల్లవేళలా మంచి వైద్య సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్ అండ్ పి.సి సిబ్బంది, వైద్యులు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**ఆదిలాబాద్ రూరల్ :** మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మామిడిగూడ సబ్ సెంటర్‌లోని సల్పలగూడ గ్రామంలో శనివారం ప్రజల కోరిక మేరకు వైద్య శిబిరాన్ని నిర్వహించామని డాక్టర్ రాహుల్ గడపాలే తెలిపారు. చిన్నచిన్న వ్యాధులకు మందుగోళీలు ఇచ్చామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రధానంగా ఇంటి ఆవరణలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ పవర్ ప్రేమ్‌సింగ్, ఇందుబాయి, ఆశా కార్యకర్త రుక్మిణి పాల్గొన్నారు.



## మారుమూల ప్రాంతాల అభివృద్ధికి సమృద్ధిగా నిధులు

**ఆసిఫాబాద్ :** మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం సమృద్ధిగా నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆత్రం సక్కు తెలిపారు. గాదిగూడ మండలంలోని పలు గ్రామాల బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో మండల వాసులు జిల్లా కేంద్రంలో ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఎంతగానో అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో గిరిజన ప్రాంతాల్లో రవాణా కష్టాలు ఉండేవని, ప్రస్తుతం కొంతవరకు వాటిని అధిగమించామన్నారు. రానున్న రోజుల్లో మరింత రవాణా సౌకర్యాలు మెరుగు కానున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## అసాంఘిక శక్తులకు సహకరించొద్దు



**నవతెలంగాణ-కోటపల్లి**

అసాంఘిక శక్తులకు సహకరించొద్దని ఏసీపీ మోహన్ అన్నారు. శనివారం మండలంలోని బొప్పారం గ్రామంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో అపరిచిత వ్యక్తులు ఎవరైన కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. నేరాలను నిర్మూలించడానికి కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీనికి ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. పత్తి, మిర్చి పంట పనుల కోసం మహారాష్ట్ర నుండి వచ్చే వ్యక్తుల పూర్తి సమాచారం ఇంటి యజమానుల దగ్గర ఉండాలని పేర్కొన్నారు. అనంతరం పత్రాలు సరిగ్గా లేని 25 వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, కోటపల్లి ఎస్ఐ సురేష్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు, భీమారం ఎస్ఐ రాజవర్ధన్, గ్రామ సర్పంచ్ జెల్ల సతీష్, స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మట్టి విగ్రహాల పంపిణీ

**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను సమితి సభ్యులు పంపిణీ చేశారు. శనివారం జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి, డీఎస్పీ ఉమేందర్, ఆర్టీఓ అధికారి పుప్పాల శ్రీనివాస్‌ను కలిసి మట్టి గణపతులను పంపిణీ చేశారు. అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను అదిలాబాద్ జిల్లా ప్రజలకు భక్తులకు శ్రీరామచంద్ర గోపాల కృష్ణ మఠంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు మట్టి గణపతి విగ్రహాన్ని తీసుకెళ్లి పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి గేడం మహదేవ్, ఉపాధ్యక్షులు రేనికుంట్ల రవీందర్, తోట పరమేశ్వర్, బారడి లచ్చు, ఉరాడే సుభాష్, బండారి దేవన్న పాల్గొన్నారు.

### బ్యాంకు రుణాలు, పథకాల పట్ల అవగాహన ఉండాలి

**నవతెలంగాణ-జైపూర్**

బ్యాంకు రుణాలతో పాటు సామాజిక భద్రత పథకాల పట్ల లబ్దిదారులు అవగాహన కల్గి ఉండాలని దక్కన్ గ్రామీణ బ్యాంక్ జైపూర్ శాఖ మేనేజర్ ఈశ్వర్‌రెడ్డి అన్నారు. రసూల్‌పల్లిలో శనివారం కళాజాత బృందంతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పథకాల ద్వారా, వ్యక్తిగతంగా లబ్ధిపొందడం, సకాలంలో బ్యాంకు రుణాలు చెల్లించి సహకరించాల్సిన విషయాలపై కళా ప్రదర్శన ద్వారా వివరించారు. పంటల రుణాలు, హౌజింగ్, ఎడ్యూకేషన్ రుణాలతో పాటు సామాజిక భద్రత పథకాలైన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి, బీమా యోజన, నగదు రహిత లావాదేవీలు, సైబర్ క్రైమ్ మొదలైన అంశాలపై ఆటపాటల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సమావేశంలో బ్యాంక్ మేనేజర్, ఎంపీ రూరల్ ఫోర్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### పట్టణంలో జీఓ 76 ఇండ్ల పట్టాల సర్వే

**నవతెలంగాణ-రామకృష్ణాపూర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం 7వ విడత పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 18వ వార్డు రామ్‌నగర్‌లో జీఓ 76 పట్టాలకు దరఖాస్తుదారుల సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఐ నవిత్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారిలో 50మంది లబ్దిదారుల సర్వే పూర్తి చేశామన్నారు. వీరి వెంట 18వ వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి గంటాలమ్మ-మూర్తి, బీఆర్ఎస్ వార్డ్ ఇన్‌చార్జి కొండ కుమార్, యువ నాయకులు పాసిగంటి శ్రీనివాస్ ఉన్నారు.

### మట్టి గణపతుల పంపిణీ

**నవతెలంగాణ-మందమర్రి**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏరియా జీఎం మనోహర్ మట్టి గణపతులను పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శనివారం మందమర్రి సిఈఆర్ క్లబ్‌లో ఏరియా జీఎం మనోహర్ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి సంస్థ మట్టితో చేసిన గణపతి ప్రతిమలను ఉద్యోగులకు, పట్టణ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. కెమికల్స్ తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల జలచరాలకు హాని కలుగుతుందని, నీటి కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, పర్యావరణ అధికారి ప్రభాకర్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, సంక్షేమ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### కాగజ్‌నగర్‌లో క్లీనప్ ర్యాలీ

**కాగజ్‌నగర్ :** క్లీనప్ డ్రైవ్‌లో భాగంగా శనివారం కాగజ్‌నగర్ పట్టణంలో ఎస్పీఎం, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ పరివార్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కాపువాడలో ఈ ర్యాలీని మున్సిపల్ ఛైర్మన్ సద్దాం హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ప్లాస్టిక్ వద్దు, పర్యావరణం ముద్దు', 'ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం' అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అంజయ్య, కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### డిగ్రీ కళాశాలలో హిందీ దివస్

**ఆదిలాబాద్‌టౌన్ :** ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో శనివారం హిందీ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం అనిత అధ్యక్షత వహించి, హిందీ భాషా ప్రాముఖ్యతను, భాష ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో హిందీ విభాగాధిపతి డాక్టర్ ఎం.సంతోష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాత్ రావు, రేఖ, నరేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**నార్నూర్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామస్తులకు కార్యదర్శి కొల శేఖర్ సూచించారు. శనివారం తాడిహత్నూర్ ఎస్సీ, ఎస్టీ వాడలో ఇంటింటా తిరుగుతూ ఇంటి చుట్టూ కుళాయిలో ఉన్న నీటిని పారబోయించారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ టైఫాయిడ్, మలేరియా, డయేరియా తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ఎస్టీ వాడలో వర్షపు నీటితో రోడ్డుపై చెత్త పేరుకుపోవడంతో చెత్తను తొలగించారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వారి వెంట ఆశా కార్యకర్త అనిత, కారోబారి దినేష్ ఉన్నారు.

# వంటావార్పుతో అంగన్వాడీల నిరసన

**నవతెలంగాణ-ఆసిఫాబాద్**

డిమాండ్లు పరిష్కరించి సర్వీస్ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్లు చేపట్టిన సమ్మె శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట వంటావార్పు నిర్వహించారు. బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు భూక్య రాజునాయక్ మద్దతు తెలిపి వంటావార్పుకు ఆర్థికంగా సహకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, అంగన్వాడీ ఉద్యోగులు వనిత, అంజలి, సరోజిని, కల్పన, సంగీత పాల్గొన్నారు.

**మోకాళ్లపై నిరసన**

**దహెగాం :** సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరసనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్వేరో నాయకుడు ప్రవీన్ మద్దతు తెలిపి ధర్నాలో కూర్చున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జయ, మమత, విజయలక్ష్మి, ఈశ్వరి, రూప, లక్ష్మి, గౌసియా పాల్గొన్నారు.

**బీజేపీ నాయకుల మద్దతు**



**బెజ్జూర్ :** తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు శనివారం బీజేపీ మండలాధ్యక్షుడు ఉమ్మెర బాలకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగభద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్‌వాడీలకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురళీధర్‌గౌడ్, ఆదివాసీ మండల అధ్యక్షుడు మెస్రం రాజారాం, మంజంపల్లి శక్తి కేంద్ర ఇన్‌చార్జి కోలా కృష్ణయ్య, బెజ్జూర్ బూత్ అధ్యక్షుడు బెనికి శ్యాంసుందర్, నాయకులు కొడప సత్యవన్, ఎర్రమా వాసుదేవ్, కొడప కొండయ్య, బాల్నే సంతోష్ పాల్గొన్నారు.

**ముధోల్ :** తహసీల్దార్ కార్యాలయ ఆవరణ కొనసాగుతున్న సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు శనివారం మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి రేష్మ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేసి నెలకు రూ.26వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు వనిత, ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

**తాండూర్ :** అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండి ఈసా, ఇతర నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైన సాంబయ్య, సీనియర్ నాయకులు గంగాధరి భీమయ్య, నగేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.







# సమగ్ర ఓటరు జాబితాను రూపొందించాలి

- ఎలక్టోరల్ పరిశీలకులు అహ్మద్ నదీమ్

**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడంతో పాటు సమగ్ర ఓటరు జాబితాను రూపొందించాలని ఎలక్టోరల్ పరిశీలకులు అహ్మద్ నదీమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో కలిసి ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ పరిశీలకులు మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయ సహకారంతో సమగ్ర ఓటరు జాబితాను రూపొందించాలని సూచించారు. అలాగే అక్టోబర్ 01, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే వారిని ఈ నెల 19లోగా ఓటరుగా నమోదు చేయించాలని, తుది ఓటరు జాబితాను అక్టోబర్ 4న ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, స్వీప్ కార్యకలాపాల నిర్వహణ, కళాశాల స్థాయిల్లో 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయించడం, బిఎల్‌ఓల ఇంటింటి సర్వే, ఈవియంల వినియోగంపై మొబైల్ వ్యాన్ల ద్వారా గ్రామాలలో ప్రజలకు విస్తృత అవగాహన వంటి అంశాలను పరిశీలకులకు వివరించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ కలెక్టర్ హేమంత్ బోర్కడే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు ఖుష్బూ గుప్తా, దీపక్ తివారి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు స్రవంతి, సురేష్, రాజేశ్వర్, తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

**నవతెలంగాణ-ఖానాపూర్**

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని ఖానాపూర్ సీఐ మోహన్, తహసీల్దార్ బౌమిక, పరిమల్ మున్సిపల్ ఛైర్మెన్ అంకం రాజేందర్‌లు అన్నారు. ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ సీఎం రావు ఫంక్షన్ హాల్‌లో పోలీస్‌శాఖ, రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28 వరకు జరిగే గణేష్ ఉత్సవాలను ప్రజలు ఆనందంగా నిర్వహించుకోవాలని అన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు మండపాల వద్ద ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. నిర్వాహకులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి సీరియల్ నెంబరు, కమిటీ సభ్యుల పేర్లు అందజేయాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ కోసం కార్యాలయానికి వచ్చి రూ.1560 చెల్లించాలని, విద్యుత్‌శాఖ ఇంజనీర్ తెలిపారు. అంతేకాకుండా నిర్వాహకులకు పెద్ద సంఖ్యలో బ్యాండ్ డబ్బులు ఖర్చు అవుతున్నాయని, పోలీసులు డీజేకు పర్మిషన్ ఇవ్వాలని హిందూ ఉత్సవ కమిటీ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజం సురేష్ పోలీసులను కోరారు. ఉత్సవాలు పూర్తయ్యే వరకు అందరం కలిసిమెలిసి బాధ్యతా యుతంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బాల మల్లేశం, ఎస్సై ఆర్. శంకర్, వైస్ చైర్మెన్ ఖలీల్, కౌన్సిలర్లు రాజుల సత్యం, కావలి సంతోష్, నాయకులు జన్నారపు శంకర్, పరిమి సురేష్, షబ్బీర్ పాషా, రాజ్ గంగన్న, కిషోర్, నాయిని సంతోష్, హిందూ ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్యామ్‌రావు ఉన్నారు.



**బేల :** మండల కేంద్రంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి మండలాధ్యక్షుడు రాపెల్లి శివకుమార్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ సాంప్రదాయ ప్రకారం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో హిందువు ఉత్సవ సమితి మండల ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షుడు కిరణ్ ముక్కవార్, రాధేశ్యం, కృష్ణ, నారాయణ, ప్రఫుల్, రాము, స్వప్నిల్, సాగర్ పాల్గొన్నారు.




**దిలావర్‌పూర్ :** యువజన సంఘం సభ్యులు గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై యాసిత్ అర్పాత్ అన్నారు. గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారు విద్యుత్తు కొరకు విద్యుత్‌శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. విద్యుత్‌కు సంబంధించిన ఎలాంటి సమస్య వచ్చినా విద్యుత్ అధికారులుకు సమాచారం అందించాలని తెలిపారు. ఊరేగింపు సమయాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తక్కల రమణారెడ్డి, ఎంపీడీఓ మోహన్, ఎంపీఓ అజీజ్ ఖాన్, ఎఓ శ్రీనివాస్, ఆయా గ్రామ సర్పంచులు ఇట్టెడి గంగారెడ్డి, నాయకులు ఒడ్నం కృష్ణ, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

## ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

టీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదిలాబాద్ డిపో ఎదుట శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, ఎస్‌బ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.భీంరావ్ హాజరయ్యారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం భీంరావ్ మాట్లాడుతూ ఆర్టీసీలో యూనియన్ ఆవిర్భావ ఆవశ్యకత గురించి వివరించారు. అప్పటి వరకు ఉన్న యూనియన్లు కార్మికుల శ్రేయస్సు కోసం కాకుండా తమ స్వార్థం కోసం యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరించే పరిస్థితులుండేవని తెలిపారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావం తర్వాతనే ఐక్యతా పోరాటం నినాదంతో విజయాలు సాధించామన్నారు. ఎన్నో ఏండ్లుగా ఎన్నో పోరాటా ద్వారా ఆర్టీసీ కార్మికులు కోరుకుంటున్నా ఆర్టీసీ ప్రభుత్వంలో విలీన డిమాండ్‌ను నెరవేర్చినందుకు సీఎంకు, గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత పెన్షన్ సౌకర్యం లేని ఆర్టీసీ కార్మికులకు సాయంగా ఉంటుందన్నారు. కార్మికుల కష్టంతో నిర్మించుకున్న తార్నాక ఆస్పత్రిని యథావిధిగా కార్మికులకే ఉంచాలని, కార్మిక చట్టాలను మార్చాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, యం.ఆశన్న, నాయకులు రమేష్, వెంకటేష్, దత్తు, సురేష్, రహీం, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- జిల్లా వైద్యాధికారి తుకారాం బట్
- ఆశా వర్కర్లకు ఆయుష్మాన్ భారత్‌పై శిక్షణ



**నవతెలంగాణ-ఆసిఫాబాద్**

గ్రామీణ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి తుకారం బట్ సూచించారు. ఆయుష్మాన్ భారత్‌పై వడ్డేపల్లి గార్డెన్‌లో ఆశా వర్కర్లకు నిర్వహించిన శిక్షణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్య సేవలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. వ్యాధులను విభజించి జన్యుపరంగా వచ్చే వ్యాధులు, అంటు వ్యాధులు గుర్తించి వాటికి అవసరమైన చికిత్స చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వ్యాధిరహిత జిల్లాగా రూపొందించడానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఆదివాసులు ఎక్కువగా ఉన్న జిల్లా కావడంతో వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ఆయుష్మాన్ భారత్‌పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ వైద్యాధికారి సుధాకర్ నాయక్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వినోద్, సిబ్బంది సంతోష్, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

**నవతెలంగాణ-రామకష్ణాపూర్**

పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం 75వ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జెండాను పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య ఆవిష్కరించారు. అనంతరం మిట్టపెల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు ఎండీ అక్బర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి 10 లక్షల ఎకరాల భూమిని 3వేల గ్రామ ప్రజలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనని కొనియాడారు. భూస్వాములు, పెత్తందారులు అరాచకాలకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమల, మల్లు స్వరాజ్యం, నల్ల నర్సిములు తదితర కమ్యూనిస్టులు పోరాడారని తెలిపారు. వారి పోరాటం ఫలితంగానే నాటి నిరంకుశ, పెత్తనందారి వ్యవస్థ నుంచి విముక్తి కలిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపెల్లి పౌల్, సాంబయ్య, వనం సత్యనారాయణ, జంగపెల్లి సత్యనారాయణ, గొడిసెల గురువయ్య, కారుకూరి రాయలింగు, డిహెచ్‌పిఎస్ నాయకులు మారపెల్లి రవి, ఏఐవైఎఫ్ నాయకులు రవీందర్, సత్యం పాల్గొన్నారు.

**తాండూర్ :** తెలంగాణ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవం సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో తాండూర్ ఐబిలో జెండా ఆవిష్కరించారు. అనంతరం అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి, జిల్లా సమితి సభ్యులు మామల రాజేశం, మండల కార్యదర్శి సాలిగామ సంతోష్, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కామర మల్లయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మొగిలి, కొలిపాక భాస్కర్, మాదారం టౌన్ సెక్రెటరీ పట్టి శంకర్, త్రీ ఇంక్లైన్ టౌన్ సెక్రెటరీ వాసాల నాగరాజు, మలిశెట్టి సత్తన్న, ఎడ్ల గోపాల్, ముత్య శంకర్, ఎడ్ల బాపు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి



**నవతెలంగాణ-జైపూర్**

నేటి బాలలే రేపటి పౌరులని, వారి ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ సత్యనారాయణ సూచించారు. మండలంలోని కానుకూరు గ్రామ పంచాయతీలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌గౌడ్‌తో కలిపి పాల్గొన్నారు. పిల్లల ఎదుగుదల కోసం పౌష్టికరమైన ఆహారం అందివ్వాలని తెలిపారు. అన్ని రకాలైన కూరగాయలు, పండ్లు, పాలు, కోడి గుడ్లు పిల్లలకు ఆహారంగా అందించాలని పేర్కొన్నారు. సరైన ఆహారం అందించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని, ఆరోగ్యానికి మించిన భాగ్యం లేదని పేర్కొన్నారు. పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. పౌష్టికాహారం కోసం ప్రత్యేకంగా ఖర్చు చేయకుండా మనం నిత్యం భుజించే ఆహారంలో అన్ని రకాలైన కూరగాయలు, పప్పు దినుసులు ఉండే విధంగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మణెమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్, రాజేందర్, దివ్య, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాలకు భూమిపూజ

నవతెలంగాణ-తలమడుగు

నూతనంగా నిర్మించనున్న మండలంలోని ఉండం, డోర్లీ గ్రామపంచాయతీ భవనాలకు బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్రం సాధించిన తర్వాత అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ తోట వెంకటేష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, గ్రామ సర్పంచ్ కంది పోచ్చు బాయి నర్సింలు, నాయకులు అబ్దుల్లా, సత్యనారాయణ, శ్రీనివస్ రెడ్డి, దేవన్న, రత్నాపూర్ సర్పంచ్ రాంబాయి పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతి సిబ్బందికి సన్మానం

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని భరంపూర్ ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నికైన సందర్భంగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పారిశుధ్య కార్మికులను సత్కారించారు. శనివారం రైతు వేదికలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు కార్మికులను శాలువాతో సత్కరించి వారి కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనిల్ రెడ్డి, గ్రామస్తులు కేధారేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం, అధికారుల పర్యవేక్షణ, సర్పంచ్ భగిరథబాయి కష్టపడటంతోనే ఉత్తమ గ్రామ పంచాయతీ ఎన్నికైందన్నారు. ఇందులో పారిశుధ్య కార్మికుల కృషి కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యురాలు శిల్పా సూచించారు. శనివారం మండలంలోని పిప్పిరి గ్రామంలో డ్రై డేను నిర్వహించారు. డ్రమ్ములు, చెత్త కుండీలు, బయట ఉన్న ఖాళీ టైర్లలో, ఇతర వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిల్పా మాట్లాడుతూ దోమల కారణంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోదకాలు వ్యాధులు ప్రబలుతాయన్నారు. దోమల నివారణకు నీటి నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లూరి కవిత రాఘన్ రెడ్డి, ఎంపీటీసీ మురళీ మోహన్, పల్లె దవాఖాన వైద్యులు ప్రశాంత్, హెల్త్ సూపర్‌వైజర్ రాణి, ఆయుష్ పార్మాసిస్ట్ బొప్పారపు అశోక్, కారోబారీ కిష్టయ్య పాల్గొన్నారు.

## విజయపాల కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-కడెం

మండల కేంద్రంలోని విజయ పాల శితలికరణ కేంద్రాన్ని విజయ డెయిరీ ఉమ్మడి జిల్లా డీడీ మధుసుధన్ రావ్ తనిఖీ చేశారు. శనివారం అక్కడితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. నాణ్యమైనపాలు రైతుల నుంచి సేకరించాలని, రైతుకు బ్యాంక్ ద్వారా ముద్రరుణాలను అందించేల చూడాలని సూచించారు. దాన, గడ్డి విత్తనాలు, మినల్ మిక్సర్ పాకెట్స్ కొంత సబ్సిడీపై రైతులకు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కడెం మేనేజర్ ఎస్.వెంకటస్వామి, సూపర్‌వైజర్ రాజేంధర్, రవి పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-కడెం

మండలంలోని కల్లెడ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భిణీలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూపర్ వైజర్ రాధ వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు చిరుధాన్యాలతో పాటు ఆకుకూరలు తినాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెడ గ్రామ సర్పంచ్ ఎంబడి లావణ్య తిరుపతి, ఉప సర్పంచ్ దుర్గయ్య, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మీ, పుష్ప, ఏఎన్ఎం సుగుణ, ఆశ వర్కర్ అనసూర్య, పాఠశాల హెచ్ఎమ్, గర్భిణీ, బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

వ్యాధుల నివారణకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ, చాందా(టి) గ్రామాల్లో డీఎల్‌పీఓ ధర్మరాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మురికి కాలువలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్ల పైన నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆనంద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నాటుసార తయారు చేస్తే చర్యలు

నవతెలంగాణ-పెంబి

నాటు సార తయారు చేస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్సై రమేష్ అన్నారు. శనివారం మండలంలోని లోతోర్యతండ, పెంబితాండ, ఇటిక్యాల తండ, తాటిగూడ తండాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గుడుంబా, నాటుసార తయారు చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాటు సారా వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. అనంతరం గుడుంబా తయారికి ఉంచిన పది లీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు ముత్యం, రషీద్, కల్పన, మధు, కమలాకర్, వెంకటేష్, గౌతం, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## శబరిమాత అఖండ జ్యోతిలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-తలమడుగు



మండలంలోని దేవాపూర్ శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమంలో ఆదిలాబాద్, బోథ్ ఎమ్మెల్యేలు జోగు రామన్న రాథోడ్ బాపురావ్, ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్, మాజీ విజయ డైరీ చైర్మన్ లోకభూమారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన మార్గంలో నడిచిన వారే ఉన్నత శిఖరాలన చేరుకుంటారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్లా, బీఆర్ఎస్ నాయకులు మొట్టే కిరణ్‌కుమార్, వెంకటేష్, పిడుగు సంజీవరెడ్డి, కాటిపల్లి వసంత రెడ్డి, తలమడుగు సర్పంచ్ కళ్యాణ్కరుణాకర్ రెడ్డి, సత్యనారాయణ, భరంపూర్ గ్రామస్తులు జగదీశ్వర్ రెడ్డి, రమాకాంత్, బర్క మల్లేష్ పాల్గొన్నారు.

## మతోన్మాద విధానాలను అరికట్టాలి

నవతెలంగాణ-నిర్మల్

బీజేపీ మతోన్మాద విధానాలను అరికట్టేల శ్రేణులు ముందుకు సాగాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. రెండు రోజులపాటు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలు తగ్గించాలని, కార్మికులకు కనీస వేతనాలు పెంచాలన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, బొమ్మెన సురేష్, సుజాత, నాయకులు ఇప్ప లక్ష్మణ్, తొడసం శంభు, అరవింద్ పాల్గొన్నారు.

## సమన్వయంతో అభివృద్ధికి కృషి

• ఎంపీపీ మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-సారంగాపూర్

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మండల అభివృద్ధి కృషి చేయాలని ఎంపీపీ మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేధికలు చదివి వినించగా, సభ్యులు లెవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ ఆదేశించారు. మండలంలో వర్షపాతం సాధారణం కంటే 7 శాతం అధికంగా పడిందని వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి తెలిపారు, మండలంలో 31, 553 ఎకరాల్లో వరి, సోయా, తొగరి, పసుపు, పత్తి పంటలు సాగవుతున్నాయన్నారు. 13,862 మంది రైతులకు పంట పెట్టుబడి సాయం రూ.17 కోట్ల వారి ఖాతాల్లో జమ చేశామని, 54 మందికి రైతు భీమా పథకం ద్వారా సాయం అందించామన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మెన్‌లు నారాయణ రెడ్డి, మాణిక్ రెడ్డి, ఎంపీడవో సరోజ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్, పీఆర్ ఏఈ శరత్ కుమార్, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకున్న అంగన్‌వాడీలు

• సీఎం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి ఐకే రెడ్డి హామీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని అంగన్‌వాడీలు ఉద్యోగులు అడ్డుకున్నారు. కుమురం భీం చౌక్ నుండి కలెక్టరేట్ వైపు వస్తున్న మంత్రి కాన్వాయ్‌ని రహదారి మధ్యలో అడ్డుకొని రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం మంత్రి వాహనం నుండి దిగి వారితో మాట్లాడారు. తమను రెగ్యులరైజ్ చేయాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తిస్తూ ప్రకటించిన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీఎం దృష్టికి తీసుకెళ్తామని హామీనిచ్చారు. అంతకు ముందు సమ్మె ఆరవ రోజుకు చేరుకోవడంతో పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. సమ్మె శిబిరం వద్ద పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆశన్న, ఉపాధ్యక్షుడు చిన్నన్న, అంగన్‌వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమగ్ర ఓటరు జాబితను రూపొందించాలి

• ఎలక్టోరోల్ పరిశీలకులు అహ్మద్ నదీం




నవతెలంగాణ-నిర్మల్

అర్హులైన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడంతో పాటు సమగ్ర ఓటరు జాబితాను రూపొందించాలని ఎలక్టోరోల్ పరిశీలకులు అహ్మద్ నదీం అన్నారు. శనివారం ఎలెక్షన్ సెకండ్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అహ్మద్ నదీమ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ నమోదు కోసం మూడు రోజుల సమయం ఉందన్నారు. ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మూడు రోజులు సమయం ఉన్నందున బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో తిరిగుతూ దరఖాస్తులను స్వీకరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగానమోదు చేసుకునేల కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కలెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కుపై చైతన్యం కలిగించేలా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, దానిలో భాగంగానే గత నెలలో ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి 5కే రన్ నిర్వహించామన్నారు. నాలుగు రోజుల పాటు స్పెషల్ క్యాంపెయిన్ డేస్, చునావ్ గ్రామ సభలో భాగంగా వివిధ గ్రామాలలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల కలెక్టర్ సంతోష్, నిర్మల్ రెవెన్యు అధనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మంచిర్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాహుల్, ఆర్డీఓలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# డీసీఎంఎస్‌ల నిర్మాణాలకు సహకారం అందిస్తాం

• రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి జిల్లాలోని డీసీఎంఎస్‌లకు పక్క భవనాలు లేవని ఆదిలాబాద్ తరహాలో నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాలలో భవనాలను నిర్మించుకోవాలని, వాటికి కావాల్సిన సహకారం అందిస్తామని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన డీసీఎంఎస్ భవన ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅథితిగా హాజరయ్యారు. ముందుగా భవనం ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో డీసీఎంఎస్ బలోపేతం కృషి చేస్తామని, ఆయా జిల్లాల్లో పక్క భవనాల నిర్మాణాలకు తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. నిర్మల్లో స్థలం ఉందని, అక్కడ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చైర్మన్ కు సూచించారు. రైతులు పండించిన ధాన్యంతో పాటు ఇతర వాటిని ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్‌ల ద్వారా కేంద్రాలను ఏర్పాటు కొనుగోళ్లు చేస్తున్నామన్నారు. అదే విధంగా ఈనెల 25న నిర్మల్‌కు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి కూడా రానున్నారని తెలిపారు. అప్పుడు డీసీఎంఎస్‌ల సమస్యలు, ఇతర నిధుల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో డీసీఎంఎస్‌ల బలోపేతం పూర్తి సహకారంతో పాటు భవనాల నిర్మానాలకు తగిన కృషి చేస్తామన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను చూసి సరిహద్దులోని గ్రామాల రైతులు తమకు తెలంగాణలో వీలినం చేయాలని కోరుతున్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పథకాలను తెలంగాణలో అమలు చేస్తు ఆదర్శంగా నిలుస్తున్నామన్నారు. పార్లమెంట్ సమావేశాలపై అందరి దృష్టి ఉందని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో ఎం జరుగుతుందో చూద్దామని అప్పటి వరకు ఓపికగా ఉందమన్నారు. ఏ నిర్ణయం వచ్చినా దానికి అనుగుణంగా ముందుకు వెళ్తామన్నారు. తాము తమ బీఆర్ఎస్ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించేశామని తెలిపారు. వేరే పార్టీల్లో ఇప్పటికే కుర్చీలు బల్లలు విరుగుతున్నాయని, తలలు కూడా పగులుతాయని ఎద్దేవా చేశారు. అనంతరం డీసీఎంఎస్ చైర్మన్ లింగయ్యను సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రితో పాటు కార్యక్రమానికి హాజరైన జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలను శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ, డీసీసీబీ చైర్మెన్లు జనార్ధన్ రాథోడ్, అడ్డి భోజారెడ్డి, ఎమ్మెల్యేలు కోనేరు కొనప్ప, జోగు రామన్న, రాథోడ్ బాపురావ్, ట్రైనీ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీవో స్రవంతి, బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి

• ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్

నవతెలంగాణ-నిర్మల్

బీడీ పరిశ్రమలో అన్ని కేటగిరీలో పని చేస్తున్న కార్మికులకు రూ. 2016 వేల జీవనభృతి ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ అన్నారు. శనివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీలు చుట్టే కార్మికులు, బట్టీవాలా, చెన్నివాల, సార్టర్, ప్యాకర్స్, వాచ్‌మెన్ ఇతర నెలసరి వేతన కార్మికులందరికీ నెలకు రూ .2016 జీవన భృతి అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై 28 శాతం జీఎస్టీ విధించడంతో బీడీ పరిశ్రమ నిర్వీర్యం అవుతుందన్నారు. కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఉండడంతో వారి జీవనం కూడా కష్టమవుతుందన్నారు. ఈ నేపథ్యంలో బీడీ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.2016 జీవనభృతి పెరిగిన ధరలకు సరిపోవడం లేదన్నారు. కార్మికులకు వెంటనే జీవనభృతి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె రాజన్న, జిల్లా అధ్యక్షులు ఎం బక్కన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రామలక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న, కోశాధికారి ఎండీ గఫూర్, కట్ట లక్ష్మీ, ఎస్ లక్ష్మీ జగన్ సింగ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు వాగ్మారే మహేందర్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు సౌకర్యం కల్పించాలని ఐటీడీఏ పీఓకు వినతి

నవతెలంగాణ-బోథ్

మండలంలోని పర్పుల పల్లె గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ కోరారు. శనివారం ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్‌కు వినతి పత్రం అందించారు. గ్రామానికి రూ. పది లక్షల రూపాయలతో గ్రావెల్ రోడ్డు నిర్మించాలని కోరారు. ఆదివాసీ గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేక పడుతున్న ఇబ్బందులను వివరించారు. దీనిపై పీవో సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేయడంతో పాటు ఐటీడీఏ డిప్యూటీ ఇంజనీర్ అధికారులను రోడ్డుకు పంపిస్తామని హామీ ఇచ్చారని ఎంపీపీ తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ జగ్నాక్ మారుతి, నాయకులు శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



## లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్ఆర్ వరప్రసాద్



నవతెలంగాణ-తలమడుగు

విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుంటు ప్రణాళికలతో చదవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని లింగి కేజీబీవీ పాఠశాలలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అథితిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన చెడు వ్యాసనలకు దూరంగా ఉంటూ లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సెల్‌ఫోన్, టీవీలకు ఆకర్షితులు కావద్దని, చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుత కాలంలో అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయని, చట్టాల గురించి తెలుసుకుంటు వాటిని ప్రతిఘటించాలన్నారు. కేజీబీవీలోని సమ్యలు జిల్లా జడ్జీ దృష్టికి తీసుకరావడంతో పరిష్కరానికి ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి శివరాం ప్రసాద్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే, క్లస్టర్ అధికారి ఉదయశ్రీ, కేజీబీవీ ఎస్ఓ సువర్ణ, డీసీపీ రాజేంద్రప్రసాద్, చిల్డ్రన్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్, సఖి కేంద్రం ప్రతినిధులు సరస్వతి, యశోద, న్యాయవాదులు నగేష్, అశోక్, ఉమేష్, రమణారెడ్డి, గంగారం పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులు

• మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం బీసీ స్టడీ సర్కిల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలని అన్నారు. రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని మట్టి వినాయకులను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజలింగం, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, బీసీ సంఘం ప్రతినిధులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

**గణపతి శోభాయాత్ర పై ముందస్తు చర్యలు...**

వినాయక నిమజ్జన వేడుకల సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా పూర్తి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ తెలిపారు. శనివారం వినాయక నిమజ్జన ఉత్సవాలు జరిగే ప్రధాన వీధుల గుండా కాలినడకన తిరిగి ఏర్పాట్లపై సమీక్షించారు. డీఎస్పీ ఉమేందర్, మున్సిపల్ కమీషనర్ శైలజ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు హన్మండ్లు, కౌన్సిలర్ బండారి సతీష్ తదితరులతో కలిసి పరిస్థితులను సమీక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

పెంబి : రానున్న గణేష్ ఉత్సవాలను శాంతియూతంగా జరుపుకోవాలని ఎస్సై రజినీకాంత్ అన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. గణేష్ నిర్వాహకులు ముందస్తుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్ గౌడ్, ఉపసర్పంచ్ స్వప్నిల్ రెడ్డి, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## భరంపూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తలమడుగు

భరంపూర్ గ్రామ అభివృద్ధి కమిటీని శనివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా గడుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సంపత్ సుధాకర్, కార్యదర్శిగా లక్ష్మణ్, కోశాధికారిగా వినోద్ కమిటీ సభ్యులుగా విఠల్, వెంకటేష్ ఎన్నికయ్యారు. కాగా వీరిని శనివారం కమిటీ సభ్యులకు రైతు వేదికలో శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భగీరథబాయి, ఉప సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, గ్రామస్తులు కేదారేశ్వర్ రెడ్డి, నరసయ్య, బాపూరావు, బషీర్, గంగారాం పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

• మాజీ ఎంపీ, బీజేపీ జిల్లా నాయకుడు రాథోడ్ రమేష్

నవతెలంగాణ-ఉట్నూర్



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని మాజీ ఎంపీ, బీజేపీ జిల్లా నాయకుడు రాథోడ్ రమేష్ డిమాండ్ చేశారు. శనివారం బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాన విధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో కేసీఆర్ అధికారంలోకి వస్తే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారన్నరు. అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడస్తున్న ఇప్పటి వరకు నిర్వహించేలేదన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, మండల అధ్యక్షులు కొలిపాక రాజశేఖర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొద్దు కిరణ్, నాయకులు లింగాగౌడ్, దేవిదాస్, కొమ్ము రామచందర్, తన్నీరు సతీష్, కాల్వ రవి, గాలి శ్రీకాంత్, రవీందర్, భుజంగ్ రావు, రవి ఉన్నారు.